వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం24, డిసెంబర్, 2022
16 పేజీలు

## గ్రామపంచాయతీలు పదిశాతం గ్రీన్‌ఫండ్‌కు వినియోగించాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

## మత్తడి వాగు మింగేస్తున్నారు



2 లో..

- కనుమరుగవుతున్న బంధం చెరువు
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ దందా
- కాపాడాల్సిన అధికారుల చేతివాటం ఎంత?

మహబూబాబాద్, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేటు సమీపంలో ఉన్న బంధం చెరువు కట్ట కింది భాగం ఇప్పటికే పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలోకి వెళ్లింది. అంతేకాకుండా చెరువు కట్ట మత్తడి పోసే అలుగు ప్రాంతం వాగు పూర్తిగా చదును చేసి ఆ భూమిని విక్రయించాలనే యోచనలో ఉన్నారు. ఇదంతా గత కొన్ని నెలలుగా బంధం చెరువు సమీపంలో నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లే ప్రాంతంలో మత్తడి వాగు కబ్జాకు గురైన అధికారులకు కనబడకపోవటం వెనుక ఏముందోనని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి నిధులు గోల్‌మాల్?

- నిధులు మింగి చేతులు దులిపిన ఘనులు
- సమస్యల నిలయంగా మారిన ఐటిడిఏ పాఠశాలలు
- తాడ్వాయిలో అదనపు భవనం పూర్తి అయ్యేది ఎన్నడో
- ప్రహారీ గోడపై ముల్లకంచె నిర్మాణం అసంతృప్తిగానే
- డిడి, ఏటిడిఓ పట్టింపులేని పనులే కారణమా ..?



2 లో..

తాడ్వాయి, ప్రభాతవార్త:

గిరిజన విద్యార్థులు చదువుకుంటున్న ఆశ్రమ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి నిధులు గోల్‌మాల్ చేసిన ఉధంతం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓ కొత్త భననాన్ని నిర్మిస్తున్నారు. అదనపు గదుల నిర్మాణనికి గాను ఐదు సంవత్సరాల క్రితం రూ.60లక్షలు పెట్టి మంజూరు చేసారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఈ పనులు చేపట్టారు.

## ఏరియా అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

- నూతన గనుల ఏర్పాటుతో ఏరియా అభివృద్ధి
- ఆడంబరంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు
- ఉత్సవాలకు హాజరైన ఎంఎల్‌ఏ దంపతులు
- ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు



8లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియా అభివృద్ధికి సమిష్టి అవసరమని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడకల్లో భాగంగా బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పటిష్టతకు కారణమైన కార్మికులకు యాజమాన్యం ప్రతి ఏటా లాభాల వాటాను దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు చెల్లించని విధంగా అందజేయటం జరుగుతుందని వెల్లడించారు.

## రైతన్నా... నీకు వందనం..





16లో..

గూడూరు, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పంటలు పండించి ప్రజలంతా మూడు పూటల కడుపు నింపుకునేందుకు తోడ్పడుతున్న రైతు మానవ సమాజంలో అన్నదాతగా నిలుస్తున్నాడు.

విద్యార్థులతో రైతులకు సన్మానం
ఓ ఉపాధ్యాయుడి వినూత్న ప్రయోగం

## విద్యార్థిని రమను అభినందించిన జిల్లా కలెక్టర్



16లో..

గణపురం, ప్రభాతవార్త

మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల నుండి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి జిల్లాకేంద్రంలో నిర్వహించి నటువంటి గణిత దినోత్సవ పోటీలలో పాల్గొని జిల్లాలో

## మన ఊరు- మనబడి పథకం నెలాఖరులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మన ఊరు- మనబడి పథకంలో భాగంగా చేపట్టిన పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ మనుమంతు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, ఎస్ఎంసీ చైర్మన్లు, ఎంఈవో, ఎంపిడివో, ఏపీవో ఇంజనీరింగ్ విభాగం ఏఈ, డీఈలు సమీక్షా సమావేశం నిర్వహించారు. 16లో..

# మత్తడి వాగు మింగేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పటికే చెరువు కట్ట కింది భాగం భూమిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టించుకోకుండా కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా సంబంధిత శాఖాధికారుల కనుసైగల్లో యథేచ్ఛగా చదును చేశారు. అయినా అధికారులు ఏ ఒక్కరోజు కూడా బంధం చెరువు వైపు పోయిన దాఖలాలు ఉండవు. ఒకవేళ అటువైపు అధికారులు వెళ్లినప్పటికీ అన్యాక్రాంతమవుతున్న చెరువు కట్ట కిందిభాగం భూమిని చూసి చూడనట్లుగా వ్యవహరించడమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా నడిబొడ్డున కోట్లాది విలువ చేసే చెరువు భూములను పట్టపగలే ఆక్రమించుకొని చదును చేసినప్పటికీ అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోకపోవడం అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వానికి జీవో ప్రకారం చెల్లించాల్సిన రుసుములను చెల్లించకుండా గండికొడుతున్నారని, అయినా అధికారులకు ఏమాత్రం చలనం లేకపోవడం బాధాకరమంటున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం చెరువులు, కుంటల ప్రాంతాలలో కట్టలు, మత్తడిలు ప్రాంతాలలో ఉన్న భూములను ఎంతవరకు వదిలివేసి ఫ్లాట్లుగా విభజించాలో అలాంటి నిబంధనలు ఏమి లేకుండా ఇష్టారాజ్యంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ప్రజలు అంటున్నారు. ఇలాంటి భూములపై ఎవరి వాటా వారిదే అనే విధంగా ప్రభుత్వాధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు కళ్లు తెరచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో కబ్జాకు గురవుతున్న చెరువు భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**చెరువు భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు**

**నీటిపారుదల శాఖ ఈఈ సమ్మిరెడ్డి**

జిల్లా కేంద్రంలోని బంధంచెరువు మత్తడి భాగంలో ఉన్న వాగు కట్ట క్రింది భాగంలో ఉన్న భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు చదునుచేసి ఆక్రమించారనే సమాచారంపై బంధం చెరువు ప్రాంతాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఆశ్రమ పాఠశాలల

# అభివృద్ధి నిధులు గోల్‌మాల్?

(మొదటి పేజీ తరువాయి..)

ఆ భవనం పనులు పూర్తి కావడానికి నిధులు సరిపోక పోవడంతో పనులు నిలిచి పోయాయి. ఈ క్రమంలో మరొక రూ.30 లక్షలను వెక్షించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అదనంగా మిగతా పనులు చేసేందుకు మరొక రూ.20లక్షలను మంజూరు చేశారు. కానీ పనుల మాత్రం పూర్తి చేయలేదు. రూ.కోటి మింగేసాయి. భవనం అసంపూర్తిగానే మిగిలింది. ఇదీ ఇలా ఉండగా ఆశ్రమ పాఠశాల చుట్టూ గల ప్రహారీ గోడపై రక్షణ కవచంగా ఇనుప ముల్ల కంచెను రెండు నెలల క్రితం ఏర్పాటు చేయించారు. పది ఏకరాల వెడల్పు గల భీం చుట్టూ వంద కీంటల ఇనుప కంచెను కొనుగోలు చేయించారు. కిలోకు ఏడు నర వంతున రూ.7500లతో కింట ఇనుప ఉసను కొనుగోలు చేశారు. కానీ ఇందోలు ఓ తీరకాసును పెట్టినట్లు గనులు చేతివాటం చూపారు. మరొక రూ.5లక్షల నిధులను గోల్‌మాల్ చేసినట్లు సమాచారం. ఇనుప కంచె మధ్యలో ఉండటం ఉండలుగా మీటరు దూరం వంతున ఒక ఉండ 10 కేజీలు ఉంటుంది. ఈ విధంగా పది కేజీల ఉండకు ఏడు వందలు వంతున రూ.7.5లక్షల నిధులను గోల్‌మాల్ చేసినట్లు తెలిసింది. గోడపై ముల్లకంచె చుట్టారు. కానీ దానికి ఎందుకు ఉపయోగం లేకుండా పోయింది. అదే విధంగా రంగపురం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు లేక మూత పడింది. కానీ సోలర్ లైట్లు మాత్రం అక్కడే వదిలేసారు. రూ.లక్షల విలువగల సోలర్లను వదిలివేయడం అధికారుల నిర్లక్ష్యనికి అద్దం పడుతుంది. చిన్నబోయినపల్లి హైస్కూల్‌లో సోలర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పైన తెలిపిన సమస్యలపై డిడి. ఏటిడిఓలు పట్టించుకోక పోవడం కారణం అంటున్నారు.





# ఎంతో పురోభివృద్ధిని సాధిస్తున్న సింగరేణి సంస్థ

- సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు
- సింగరేణి దినోత్సవ వేడుకల్లో మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి
- ఆకట్టుకున్న స్టాల్స్

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్23:





సింగరేణి సంస్థ రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రోత్సాహంతో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ సారధ్యంలో ఎంతగానో పురోభివృద్ధిని సాధిస్తుందని, ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించి విద్యుత్ ఉత్పాదకత రంగంలో సత్తా చాటుతుందని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ దినోత్సవ వేడుకలను సింగరేణి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి జీతభత్యాలే కాకుండా సంస్థ ఆర్జించే లాభాల్లో కూడా వాటా అందిస్తుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ కార్య క్రమాలు ప్రవేశపెడు తుందన్నారు. ప్రత్యేక్షంగా, పరోక్షంగా సింగరేణి సంస్థ లక్షలాదిమందికి జీవనోపాధి కల్పిస్తుందన్నారు. సింగరేణీయులందరూ ఐక్యంగా పనిచేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. సింగరేణి కార్మికుల సౌకర్యాలకు సీఎస్ఆర్ నిధులతో మణుగూరు ప్రాంతంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు పాటుపడుతుందన్నారు. రక్షణ, పర్యావరణ పరిరక్షణ విభాగాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయస్థాయి అవార్డులను సింగరేణి సంస్థ సొంతం చేసుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ప్రారంభించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా సేవా అధ్యక్షురాలు జి.సునీత, గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావు, ఏజీఎం(కేపీయూజీ) జి.నాగేశ్వరరావు, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్డ్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో వెంకటరమణ, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, డీజీఎం(ఎస్ఎంఎస్ ప్లాంట్) ఎండీ.రజాక్‌పాషా, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, ఇతర కార్మికసంఘాల నాయకులు, ఏరియా అధికారులు, ఇల్లందు లేడీస్‌క్లబ్, సేవాసభ్యులు, సింగరేణీయులు, వారి కుటుంబసభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

## ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆందోళన

## జిల్లా కలెక్టర్‌కు వినతి

ఖమ్మం, డిసెంబర్ 23, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టరేట్ ఎదుట బయటనుంచి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ.... గత 28సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోలనలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ 100రోజుల్లో వర్గీకరణ చేస్తానని చెప్పి మాదిగలను మోసం చేసిందని, ఇటు కాంగ్రెష్ ఆటో టీఆర్ఎస్ మోసాలకు గురిచేసామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కో ఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు, వంగూరి ఆనందరావు, తూరుగంటి అంజయ్య, పోలికపోగు వెంకటేశ్వరరావు, పగటికత్తుల ఈదయ్య, క్రాంతికుమార్, ప్రభాకర్, బిక్షపతి, సునీల్, రామాఉ, బాబు, జనార్దన్, శ్రీను, హన్మంతరావు, సైదులు, రోశయ్య, ముత్తారావు, నాగేశ్వరరావు, శేఖర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, శ్రీకాంత్, ఏడుకొండలు, బలరాం తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి

## -రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని తహాసీల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు కానుకగా ఇచ్చే దుస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరివిస్తూ ప్రభుత్వ పరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా పండగలు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. క్రైస్తవులందరూ పండుగని సంక్షషంగా, ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంసిపిఐయు ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త** ఎంసిపిఐయు ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్ ఆధ్వర్యంలో సీనియర్ రైతు అయినటువంటి కంది కట్టమల్లారెడ్డి అనే రైతును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులంతా రైతులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. జయంతి, వర్ధంతి వేడుకలు, పాలాభిషేకాలు చేసే పార్టీలు రైతు వేదికలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ఆరుగాలం పంటలను సాగు చేసే రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాంటిది ప్రభుత్వాలు పార్టీలు రైతు దినోత్సవ వేడుకలు చేయడంలో విఫలం అయ్యాయన్నారు. ఇప్పటికైనా రైతుల యొక్క శ్రమను గుర్తించి వారికి ప్రోత్సాహక వేడుకలు చేపట్టి సన్మానించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంది పూలమ్మ, వీరమల్ల ఇంద్ర, కోరె కోమల, మన్నెం దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సెంట్రింగ్ నూతన కమిటీ ఎన్నిక

**బచ్చన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త :**

మండలం భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ కొత్త సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడుగా ఎద్దు హరీష్, ఉపాధ్యక్షుడుగా మానుపాటి నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శిగా రాగిపల్లి పరమేశ్వర్, సహాయ కార్యదర్శిగా యాట మహేందర్, కోశాధికారిగా కుకుడాల ప్రశాంత్, ఆర్గనైజర్గా బొల్లారం స్వామిలను ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ సభ్యులు కాసాల కరుణాకర్, ఎద్దురామలింగం, ఎద్దుప్రభాకర్, ఎద్దుచంద్రమౌళి, పంచాల శ్రీనివాస్, ఎద్దునాగయ్య, ఎద్దు రవీందర్, జంజాల ఉపేందర్, నీలం కరుణాకర్, మలుగ సంపత్, సెంట్రింగ్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



# మర్రిపల్లి గ్రామానికి రేషన్‌షాపు మంజూరి చేయాలి

**దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త** మండలంలోని మర్రిపల్లి గ్రామానికి కొత్త రేషన్‌షాపు మంజూరి చేయాలని వరంగల్ రెవిన్యూ అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ కోటకు శుక్రవారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబిరి రమేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారన్నారు. మర్రిపల్లి గ్రామంలో రేషన్‌షాపు లేనందున మహ్మదాపురం గ్రామానికి వెళ్లి సరుకులను తీసుకోవాలన్నారు. పక్క గ్రామానికి వెళ్లాంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు తంబ్ పెడితేనే సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు నడువలేక పోతున్నారన్నారు. వెంటనే మర్రిపల్లికి రేషన్ షాపు మంజూరి చేయాలన్నారు. సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి మీ ఊరులోనే రేషన్ సరుకులు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు.



# వినియోగదారుల్లో చైతన్యం పెరగాలి

**నెక్కొండ, డిసెంబర్ 23, ప్రభాతవార్త** వినియోగదారుల్లో ప్రశ్నించే చైతన్యం పెరిగినప్పుడే ఆన్లైన్ ప్రత్యక్ష వ్యాపార లావాదేవీల్లో మోసాలను అరికట్టవచ్చని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అప్పలరావుపేట మైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రావణ్‌కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్య సదస్సును నిర్వహించారు. వినియోగదారులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహిస్తున్నదన్నారు. పాఠశాల స్థాయి నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు. వినియోగదారులు రక్షణ చట్టం 2019 ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. మార్కెట్లో జరిగే మోసాలు నష్టాలను ఈ చట్టం పట్ల అవగాహన పెంచుకొని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గీత, భూలక్ష్మి, శ్యాంసుందర్, గోపాలరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో పివికి ఘననివాళి



**గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:** బహు భాష కోవిదుడు తెలంగాణ ముద్దుబిడ్డ అపర మేధావి దేశప్రధానిగా అభివృద్దిని సాధించి ప్రతిష్టను పెంచిన మాజీప్రధాని పివి నర్సింహారావు 18వ వర్థంతిని మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కాంగ్రేస్ పార్టి కార్యాలయంలో శుక్రవారం మండల కాంగ్రేస్ పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు ఆద్వర్యంలో పివి వర్థంతి సభను ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశప్రధానిగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచిన ఘనుడు అపరమేధావి అని అన్నారు. అనేక పదవులను, దేశప్రధానిగా దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ముందుకు నడిపించారని సూచించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయనకు భారతరత్న ఇవాలన్నారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, పార్టిమండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మహిలా నాయకరాలు షంషాద్‌బేగం, దీకొండరాము, తదితరులున్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ




**జఫర్‌గడ్, డిసెంబరు23 ప్రభాతవార్త :** మండలంలోని కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ హిమజా రెడ్డి సహకారంతో విద్యార్థులకు ఉచితంగా స్టీల్‌ప్లేట్లు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధి పల్లెరాజిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు రూ.2600 ఆర్థికసహకారంతో మండలంలోని కూనూరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గాదెపాక భాస్కర్, చల్లకుమారస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## కన్నుల పండువగా గోదాదేవికి లక్ష్మీసహస్రనామ కుంకుమార్చన

**గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీగోదాదేవికి మహిళలు, భక్తులు లక్ష్మీసహాస్రనామ కుంకుమ పూజలు కన్నుల పండువగా జరిపించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగ ంగా ప్రతియేటా 2వ శుక్రవారం శ్రీగోదాదేవి అమ్మవారులకు భక్తిశ్రద్దలతో కుంకుమ పూజలు నిర్వహిండం ఆనవాయితీ. ఆలయ వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా అమ్మవారికి మంత్రోత్సరణాల నడుమ పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. పూలమాలతో వైభవంగా అలంకరించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీగోదాదేవి అమ్మవారిని పూలమాలలతో అలంకరించిన పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్సరణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీ అష్టోత్తర, గోదాఅష్టోత్తర,లతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతులు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మహిళా భక్తులు కైలా సుధా, పరుచూరి కనకమ్మ, పుల్లఖండం కవిత, పబ్బిశెటి తరంగణి, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి సునిత, చందా రేవతి, పుల్లఖండం ప్రవీణ, అత్తులూరి రమా, భోనగిరి లక్ష్మీ, పులిమాటి లక్ష్మీ, పుల్లఖండం కుమారి, మాళోత్ మానక్యమ్మ, తదితరులున్నారు.



## గౌడ బంద్ పథకం గౌడుల కోసం ప్రవేశపెట్టాలి



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త** గౌడ బంద్ పథకం గౌడుల కోసం ప్రవేశపెట్టాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. గీత వృత్తిలో ప్రాణాలు పోగొట్టుకుంటున్న గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ బంద్ పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గీత కార్మికుల వృత్తిని నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు గీత వృత్తిని అదునీకరించాలని, 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చేయాలని, తాటి వనాలను పరిరక్షించాలని రమేష్ గౌడ్ తెలిపారు.

**మోకుదెబ్బ డివిజన్ అధికార ప్రతినిధిగా వెంకట్‌గౌడ్..**

నర్సంపేట డివిజన్ మోకుదెబ్బ అధికార ప్రతినిధిగా మండలంలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన పంజాల వెంకట్ గౌడ్‌ను శుక్రవారం నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం వెంకట్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్ గౌడ్, సలహాదారు మాచర్ల ఐలుమల్లు గౌడ్, గౌరవ అధ్యక్షులు గోడిశాల సదానందం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, తాళ్లపెల్లి చేరాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో వెంటనే పీఆర్సీ ప్రకటించాలి

**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ఆర్టీసీలో వెంటనే పీఆర్సీ ప్రకటించాలని నర్సంపేట డిపో జేఏసీ కన్వీనర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో సెక్రటరీ ఓరుగంటి కొమ్మాల అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నర్సంపేట డిపోలో నల్ల బ్యాడ్జీలు ధరించి పెండింగ్ లో ఉన్న రెండు పే స్కేల్ బాండు డబ్బులు ఇవ్వాలని వెంటనే ప్రకటించాలని నిరసన డిపో కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు ఓరుగంటి కొమ్మాల, పోలిశెట్టి రంగయ్య, మోహన్, యాకన్న, శ్రీనివాస్, సింగు జెశ్రీను, వాస్ అరుణ, పద్మ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల వార్త

# క్రాంతి జ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంయలో చీరెల పంపిణి

**-లోక రక్షకుడు యేసుక్రీస్తు**

**- క్రాంతి జ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ ఐత ప్రవీణ్‌కుమార్**

*రాయపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



యేసు క్రీస్తు లోక రక్షకుడని ఆయన బోధనలు పాప పరిహారానికి మార్గమని క్రాంతిజ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ ఐత ప్రవీణ్‌కుమార్ అన్నారు. మినీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని నూత్య ఇండియా చర్చ ఆఫ్ గాడ్ ప్రార్థన మందిరంలో రెవ ఫాథర్ ఇమ్మడి ఆంద్రయ్య అధ్యక్షతన క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చీరెల పంపిణి కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ ఐత ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు కొండేటి అనిత, సత్యం, తుమ్మల రవీందర్‌లు పాల్గొని చీరెలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా క్రాంతిజ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి శాంతి, ప్రేమతో జీవించాలని యేసు క్రీస్తు ప్రభోదించారని, లోక రక్షణ కోసమే యేసు క్రీస్తు జన్మించారని తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి సంవత్సరం క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద క్రైస్తవ మహిళలకు చీరెల పంపిణి చేయడం జరిగుతుందని అందులో భాగంగా నేడు న్యూ ఇండియా చర్చ్ ఆఫ్ గాడ్ ప్రార్థన మందిరంలో 90 మంది నిరుపేద మహిళలకు చీరెలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సిలువేరు ఆనందం, కొండేటి కుమారస్వామి, కొండేటి వెంకటేశ్వర్లు, ఐత యాకాంతం, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మహిళా సంఘం సభ్యులు

*రాయపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన ఐకేపి మహిళా సంఘం సభ్యులు మహిళా సమాఖ్య భవనంకు ఇటీవల 10లక్షల మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం హన్మకొండలోని ఆర్అండ్‌బిగెస్ట్‌హౌజ్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మహిళా సమైక్య భవనంకు అదనంగా పది లక్షలు నిధులు కావాలని మంత్రి ఎర్రబెల్లికి వినతిపత్రం ఇవ్వగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరితారవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కేంద్రం మొండి వైఖరి విడనాడాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్**

*రాయపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



రైతులపై క్రింద కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింహనాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతాంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ ఓసిటి గ్రౌండ్‌లో భారీ ధర్నా కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబందు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు నర్సింహాచార్యులు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కొండూరు రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, టిఆర్ఎస్ నాయకులు గారే నర్సయ్య, కోదాటి దయాకర్, లేతకుల యాదవరెడ్డి, ఐత రామచందర్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, బిల్లా సుభాషర్రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్, గబ్బెట బాబు, ముద్రబోయిన సుధాకర్, చందురాముయాదవ్, సంకినేని ఎల్లస్వామి, అశ్రఫ్‌పాషా, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు వ్యక్తులు బైండోవర్

*ఐనవోలు,డిసెంబర్22,ప్రభాతవార్త*

నలుగురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఖిలావరంగల్ ఎక్సైజ్ ఎస్సై సరిత శుక్రవారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నందనం,రాంనగర్, ఐనవోలు గ్రామాల్లో మద్యం షాపుల నిర్వహకులను ముందస్తు చర్యగా ఇస్త్రం మారమ్మ,ఇస్త్రం సోమయ్య,బెల్లి ఎల్లయ్య,బొల్లెపెల్లి భారతిలను తహశీల్దార్ రాజేష్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బాదిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

*రాయపర్తి, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ అంబటి రమాదేవి భర్త అంబటి శ్రీను, సిపిఐ పార్టీ సీనియర్ వీరగంధం నర్సింహారావు, ఏకేతండా గ్రామంలో రాయపర్తి పిఎసిఎస్ డైరెక్టర్ సుమోనాయక్ తండ్రి ఇటీవల వివిధ కారనాలతో మరణించగా బాదిత కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కందికట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

*శాయంపేట, డిసెంబరు 23 ప్రభాతవార్త :*

మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామానికిచెందిన భూతాల సురేష్ వ్యాపారల అవసరాల నిమిత్తం శాయంపేట గ్రామానికిచెందిన కుసుమ శరత్ వద్ద సుమారు ఐదునెలల నరకితం రూ.20లక్షలు అప్పుగా తీసుకోగా గత 20రోజుల క్రితం కుసుమ శరత్ సురేష్ ఇంటికివెళ్లి అపుప విషయంలో అతనిని దూషించి బలవంతంగా అక్కడినుంచి తన ఇంటికి తీసుకుని వెళ్లి మూడుగంటల పాటు నిర్బంధించి సురేష్‌కు సంబంధించిన ఇంటిపత్రాలు తీసుకున్న అనంతరం విడిచిపెట్టాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈనెల 16న సురేష్ శాయంపేటలోని తన ఇంటిని అమ్మకానికి బోర్డుపెట్టగా విషయం తెలుసుకున్న కుసుమ శరత్ అతని భార్య రమాదేవి ఈనెల 19న సురేష్ ఇంటికి వెళ్లి చుట్టుపక్కల వారి ముందు అప్పువిషయంలో దుర్భాషలాడుతూ దాడిచేసి మానసికంగా వేధించగా అవమానాన్ని భరించలేక అదేరోజుసాయంత్రం పురుగుల మందును తీసుకుని కొత్తగట్టు శివారు వద్దకు వెళ్లి పురుగుల మందుతాగి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలిపాడు. వెంటనే వారు చేరుకోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ సురేష్ గురువారం రాత్రి మృతిచెందాడు. కుసుమ శరత్ అతని భార్య రమాదేవిపై సురేష్ భార్య రాణి శుక్రవారం ఫిర్యాదు చేయగా ఎస్ఐ వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

– సురేష్ మృతికి కారకులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి..

గండ్ర సత్యనారాయణరావు

మండలంలోని హుస్సేన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూతాల సురేష్‌చావుకు కారకులైన వ్యక్తులపై వెంటనే తగు చర్యలు తీసుకుని బాధ్యులను కఠినంగా శిక్షించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్రసత్యనారాయణరావు డిమాండ్‌చేశారు. మండలకేంద్రంలో నిరసన తెలుపుతున్న సురేష్ కుటుంబ సభ్యులకు మద్దతు తెలిపారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న సురేష్ కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని లేకుంటే సురేష్ కుటుంబ సభ్యుల తరుపున న్యాయంజరిగే వరకు కాంగ్రెస్‌పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు.

## ఉద్యమ నాయకుడిపై అసత్య ఆరోపణలు చేస్తే ఖబర్దార్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :*




ఉద్యమ నాయకుడిపై అసత్య ఆరోపణలు తగదని శుక్రవారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో యూనివర్శిటీ గెస్ట్‌హౌజ్‌లో యూనివర్శిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో యూత్‌రాష్ట్ర నాయకులు వీరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనలో ఆనాడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ఉండి ఉద్యమాన్ని ముందుకు నడిపారన్నారు. తెలంగాణ వచ్చాక అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న వినయ్ భాస్కర్‌పై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రెండురోజుల నుంచి నగరంలో వాల్‌పోస్టర్ల మీద రాజకీయం చేస్తున్నారని, అలాంటి వాల్‌పోస్టర్లకు బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ చీఫ్ విప్ వినయభాస్కర్‌కు ఏమాత్రం సంబంధం లేదన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు, అసమర్థత నాయకత్వంతో ప్రజలకు మేలుచేయని వారు తమ నాయకునిపై ఇష్టం వచినచనట్లు మాట్లాడడం వారి దివాళకోరుతనానికి నిదర్శనం అన్నారు. మచ్చలేని ప్రజానాయకునిపై అర్థరహిత ఆరోపణలు చేస్తూ ఊరుకోము అని, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అభివృద్ధికి సహకరించాలన్నారు. లేకపోతే మేముకూడా దాడులు చేస్తాం ఖబర్దార్ అని హెచ్చరించారు. సమావేశంలో కొమురయ్య, శరత్‌చంద్ర, కంజర్ల మనోజ్, సూర్యకిరణ్ వర్మ, జట్టిరాజేందర్, కలకోట్ల సుమన్, నాగరాజు, శ్రీకాంత్, రవి, మధు, అనిల్, వినోద్, వంశీ, నాగరాజు, మధు, రాంబాబు పాల్గొన్నారు.

## ఏరియాలో ఘనంగా సింగరేణి డే వేడుకలు

*కొత్తగూడెం, డిసెంబర్ 23 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఫోక్ డాన్స్, మిమిక్రీ, మ్యాజిక్ షో, టాకింగ్ డాల్, సేవా సభ్యులచే డాన్స్ ప్రోగ్రాం, సింగరేణి కళాకారుల వివిధ సాంస్కృతిక కార్యక్రమంలో అలరించాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జక్కం రమేష్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీఎంవోఏఐ ఏరియా అధ్యక్షుడు పాలడుగు శ్రీనివాస్, జీకేవోసీ పీవో రమేష్, ఎస్‌వోటు జీఎం ఆర్.నారాయణరావు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజెంట్ రవీందర్, సేఫ్టీ ఆఫీసర్ కోటిరెడ్డి, డీజీఎంలు సామ్యూల్ సుధాకర్,ఆంజనేయశెట్టి, డీజీఎం ఇంచార్జి వెంకటేశ్వర్లు, యోహాను, ఇతర అధికారులు, నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతుల కల్లాలపై కేంద్రానికి ఎందుకింత కుళ్లు

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

రైతు వ్యతిరేక విధానాలతో దేశవ్యాప్తంగా రైతుల ఉసురుపోసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతు కల్లాలపై కుట్రలు చేస్తూ నిధులు వెనక్కి చెల్లించాలని హుకుం జారిచేసి కేంద్ర ప్రభుత్వం అదికార పూరిత వైఖరిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తరకరామరావు ఆదేశానుసారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాలసముద్రం లోని ఏకశీల పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ధర్నా కార్యక్రమం ఇంచార్జి శాసన మండలి సభ్యులు కడియం శ్రీహరి పాల్గొని కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తూర్పాల బట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయాన్ని పండుగ చేస్తుంటే రైతును రాజును చేస్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం న విధానాల ద్వారా రైతు నడ్డిని విరుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మన ప్రాంతాన్ని ఎడారిగా మార్చి ఆంధ్రా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఆనాటి ఉమ్మడి పాలకుల కబంద హస్తాల నుండి రక్షించుకొని దేశంలో అత్యధిక ధాన్యాన్ని పండిస్తున్న పంజాబ్ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగింది అంటే ఆ ఘనత మన ముఖ్యమంత్రి కేసిఆర్ గారిదేనని ఆయన అన్నారు. ఎడారిగా నెర్రలు వారిన తెలంగాణ దుక్కులకు నేడు గోదావరిని తరలించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రపంచానికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ఒక వైపు మన ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు బంధు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు ఇట్లాంటి ఎన్నో వసతులను కల్పించి రైతుకు ఆధాయాన్ని పెంచుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం రైతు నల్ల చట్టాలు, మీటర్లకు మోటర్లు పండించిన ధాన్యానికి కొర్రీలు పెడుతూ రైతుల మెడలకు ఉరి తాళ్లను భిగిస్తున్న బిజెపి సర్కారు కొత్తగా కల్లాల పేరుతో శవాల దగ్గర పేలాలు ఎరుకున్న చందంగా కేంద్రం వ్యవమరించడం అత్యంత హేయమైన చర్య. ఉపాధిహామి పథ కాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతం గానికి సహకరించాలని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం పంపించినటప్పటికి కేంద్రం చోద్యం చేస్తూ.. రైతు కల్లాలను చెల్లించి 151 కోట్ల రూపాయల నిధులను తిరిగి వెనక్కి చెల్లింపు చేయాలని ఆదేశించడం కేంద్ర ప్రభుత్వ కుట్రబాజీ తనానికి పరకాష్టగా నిలుస్తుందని ఆయన అన్నారు.



**కడియం శ్రీహరి మాట్లాడుతు....**

కేంద్ర బిజెపి సర్కార్ తెలంగాణ రాష్ట్రంపై విద్వేషాన్ని వ్యక్తపరుస్తూ తన బట్టెబాజ్ విధానాన్ని తెలియపరుస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో లక్షల కోట్ల రూపాయల నిధులను వ్యవసాయానికి కేటాయించి వ్యవసాయాన్ని పండుగ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎరువులు విత్తనాలకు 4 నుండి ఐదు రోజులు లైన్లలో ఉన్న దొరకని స్థితి నుండి నేడు రైతులే నిల్వ చేసుకునే స్థితికి రావడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. కేసిఆర్‌కు రైతులు దోస్తులైతే.. మోడికి ఆదాని, అంబానీలు మాత్రమే దోస్తులని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు లాభం చేయాల్సిన ఈ దొంగ బట్టేబాజ్ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీలు చేయడం వారి దౌర్భాగ్య పరిస్థితికి అద్దుపడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంబానీ, ఆదానీల ఆస్తులు ప్రస్తుతం ఎంత అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుండి హక్కుగా రావాల్సిన నిధులను తీసుకురావాలని లేకుంటే అన్ని మూసుకొని కూసోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర బిజెపి నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు డా.తాటికొండ రాజయ్య, ఓడితల సతీష్‌కుమార్, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్‌కుమార్, రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, ఆగ్రోస్ మాజీ చైర్మన్ కిషన్‌రావు, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, జిల్లా జడ్పిటిసిలు, ఎంపిపిలు కార్పొరేటర్లు సర్పంచ్‌లు గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుంటే నాపై అసత్య ప్రచారం చేస్తూ పోస్టర్లు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుంటే నాపై అసత్య ప్రచారం చేస్తూ పోస్టర్లు అంటిస్తారా అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఎవరని సర్వే చేస్తే అందులో మొదటి స్థానంలో నువ్వు ఉంటావు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ముందుగా మాజీ ప్రధాని వి.వి.నరసింహారావు వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పత్రికా విలేఖరుల సమవేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికలలో అర్హత కల్గిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వమే ఉచితంగా డబుల్‌బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం, చేపట్టి ఇస్తుందని టిఆర్ఎస్ పార్టీ హామి ఇచ్చింది. ఆ హామి ఇప్పటి వరకు నెరవేరలేదు. డబుల్‌బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పథకం కొనసాగిస్తూనే, సొంత స్థలం ఉన్న అర్హులైన పేదల డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇస్తామని 2018 ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ మళ్లీ హామి ఇచ్చింది. పేద ప్రజలను మభ్యపెట్టి ఓటు వేయించుకుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్లను దండుకోవడం కోసం అసెంబ్లీ సాక్షిగా హరీష్‌రావు ప్రతి నియోజకవర్గంలో 3 వేల మందికి 3లక్షల రూపాయల చొప్పున ఇస్తామని మళ్లీ మాయ మాటలు చేప్పడం జరిగిందన్నారు. ఎన్నికలు పూర్తయి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికి ఈ పథకం గురించి ఎక్కడా మాట్లాడుకోవడం వల్ల.. మన పోరాటం చేస్తే తప్ప మన నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరగదని భావించి నెను 19వ తేదిన కాజిపేటలో నిరసన దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. సమస్యలపై చర్చించి మనకు న్యాయం చేకూరుస్తాడని అనుకుంటే ఈ చేతగాని దద్దమ్మ నాపై వ్యక్తిగత విమర్శలకు దిగుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నేను అక్రమాలకు పాల్పడినట్లు నాపై వాల్ పోస్టర్లు అంటించారు. ఈ ఇండ్ల విషయమే కాదు ప్రజలు పడుతున్నా ఇంకా ఎన్నో సమస్యలపై నేను యుద్దాన్ని ప్రకటించబోతున్నానని నీకు చేతనైతే వాటి పరిష్కార దిశగా పని చేయాలని, నాపై ఇలా అస్యత ప్రచారంతో బురద జల్లాలని ప్రయత్నిస్తే ప్రజలే నిన్ను రాభోయే ఎన్నికలలో బొందపెడుతున్నారన్నారు. ఇంతటితో నువ్వు దీనిని ఆపకపోతే పరువు నష్టం దావా వేయడానికి నేను వెనుకాడనని హెచ్చరిస్తుననని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపిగా పోటిచేసిన అభ్యర్థి దొమ్మటి సాంబయ్య, వర్దన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతు ల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ డా.పెరుమాండ్ల రామ కృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మ తి విక్రం, జిల్లా ఐఎస్‌టీయూసీ చైర్మన్ కూర వెంకట్, ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, యువజన కాంగ్రెష్ రాష్ట్ర కార్య దర్శి పల్లె రాహుల్‌రెడ్డి, మైనార్టీ డిపార్టుమెంట్ రాష్ట్ర కార్యదర్శి ఖాజామోయినోద్దిన్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్‌నేవాల్, టిపిసిసి ఎస్సీ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ అర్షం అశోక్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు23 ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ గంటా రవీందర్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు టై, బెల్టుల క్రీడా వస్తువులను మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా రవీందర్ విద్యార్థులకు శుక్రవారం అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గంటా రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, ఎస్ఎంసీ చైర్మన్ వారాల రాజు, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్, హెచ్ఎం బి.రఘుజీ, పీఈటీ ప్రమోద్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాసులు, నాగార్జునరావు, శ్రీనివాస్, రాగమణి, వాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.






## సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం

పర్వతగిరి, డిసెంబర్ 23, ప్రభాతవార్త




పర్వతగిరి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ప్రిన్సి పాల్ ఆర్.సమ్మయ్య ఆధ్వర్యంలో వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమం 13-12-2022 నుండి 23-12-2022 వరకు నిర్వహించడం జరి గింది.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లుగా కవిత రావత్, సాత్వికారెడ్డి, పూజశ్విని యాదవ్, టి.జ్యోతికా, హరిప్రియ, శ్రీజ వ్యవహరించారు.వీరు విద్యార్థునులకు విద్య, ఆరోగ్యము, సురక్షత, అమ్మాయిల హక్కులు, భవిష్యత్ ప్రణాళిక గూర్చి నైపుణ్యాలు పెంపొందించుకోవడం ఎలా? అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాంఘీక సంక్షేమ గురుకుల ఉపకార్యదర్శి అలివేలు విచ్చేసారు. విద్యార్థి నులను వారు శిక్షణ పొందిన అంశాల గూర్చి అడిగి తెలుసుకు న్నారు.శుక్రవారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి శిక్షణ ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య, వైస్‌ప్రిన్సిపాల్ స్వాతి, సీనియర్ జెఎల్ శరత్‌బాబు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసు ద్వారా ప్రసాదాలు

లింగాలఘణపురం, డిసెంబరు23 ప్రభాతవార్త :

ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ప్రత్యేక అర్చనసేవలు అందించేందుకు తపాలాశాఖ ముందుకు వచ్చింది. ప్రజలను ఈ సేవనుల వినియోగించుకోవాలని జనగామ ఈస్ట్ సబ్‌డివిజన్ పోస్టర్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్‌కుమార్ తెలిపారు. నవాబుపేట పోస్టాఫీస్ కు తనిఖీ నిమిత్తం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023లో జనవరి 2వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలో గల భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంతోపాటు సుప్రసిద్ధ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనాలు ప్రత్యేక పూజలు జరుగనున్న నేపథ్యంలో రద్దీ దృష్ట్యా ఆలయాలకు వెళ్లలేని భక్తులకోసం రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ, భారత తపాలశాఖ సంయుక్తంగా చేపట్టిన సేవల ద్వారా నిర్ణిత రుసుము చెల్లించి భక్తుల పేరిట ప్రత్యేక పూజలు చేయడంతోపాటు నేరగూ ఇంటికి ప్రసాదం పూజ ద్రవ్యాలు అందించాలని నిర్ణయించారని తెలిపారు. ఒక్కో ఆలయానికి రూ.210లను మీ సమీపంలోని పోస్టాఫీస్‌లో చెల్లించినట్లయితే ప్రసాదం పోస్ట్ ద్వారా మీ ఇంటికి వస్తుందన్నారు. మిగతా వివరాల కోసం మీ దగ్గరలోని పోస్టాఫీసును సంప్రదించాలన్నారు. ఈ సదరుపాయం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

బచ్చన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త :

ఆదర్శ పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఎంఈవోగా కార్తిక్, ప్రిన్సిపాల్‌గా భావన, వైస్‌ప్రిన్సిపాల్‌గా లికితా, ఇతర పాఠ్యాంశ టీచర్లుగా విద్యార్థులు పాల్గొని చాలా చక్కగా పాఠశాలలోని వివిధ రోజువారి కార్యక్రమాలు నిర్వహించారు. చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎండి.రంజాన్

రఘునాథపల్లి, డిసెంబరు23 ప్రభాతవార్త :

బీఆర్ఎస్‌పార్టీ రఘునాథపల్లి మండల మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని గబ్బెట గ్రామానికిచెందిన సీనియర్ నాయకులు ఎండి.రంజాన్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా రంజాన్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీని బలోపేతం చేసి ప్రజల్లోకి సంక్షేమ పథకాలు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రాజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# పివి.వర్ధంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిధుడు, నూతన ఆర్థిక విదానాల రూపశిల్పి పూర్వ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు 18వ వర్ధంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరిస్తూ పి.వి. విగ్రహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పి.వి కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణిదేవి రచించిన పుస్తకాలతో పాటు నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.నర్సంపేట మండలం పి.వి. జన్మస్థలం అయినటువంటి లక్నేపల్లి గ్రామంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోడిశాల రాంబాబు, ఎంపీపీ మోతె కళావతి పద్మనాభరెడ్డి, జడ్పీటీసీ కోమడ్ల జయ గోపాల్ రెడ్డి, ఎంపీటీసీ ఉల్లేరావు



రజిత, రామారం సర్పంచ్ కొడారి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు పత్కాల కొమ్మాలు, స్థానిక నాయకులు రవీందర్ శర్మ, బగ్గి రాజు, ఆర్‌డివో సిహెచ్.శ్రీనివాసులు, నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ప్రముఖ వైద్యులు డి.లెక్కల విద్యాసాగర్ రెడ్డి తదితదరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**
స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నిర్సంహరావు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం పీవీ నర్సింహరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీణ వర్గాల కోసం నిరంతరం కృషి చేశాన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, సోమారాణి, కోటి, కిరణ్, రమేష్, బషీర్, సురేందర్, సంతోష్, కర్ణాకర్, కృష్ణమూర్తి, అనిత, సతీష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించి అధికార పార్టీలే ఆందోళన చేయడం సిగ్గుచేటు

### ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన-ఆర్డీవో వద్ద ధర్నా

**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఒకరిపై ఒకరు విమర్శలు ఆందోళనలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడపడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆద్వర్యంలో అర్హులైన పేదల ఇండ్ల నిర్మాణం చేపట్టుకోవడానికి పదిలక్షల రూపాయలు ఇవ్వాలని అందుకోసం ఇంటిబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట పట్టణంలో వందలాది మంది పేద ప్రజలు ఎర్రజెండాలు చేత భూమి నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేషన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు సీట్లు రాజకీయ ప్రయోజనాలను ఇచ్చినంత ప్రాధాన్యత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో లేదని దాంతో పేద ప్రజలకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పైగా ఇచ్చిన హామిల అమలు కోసం ప్రజలు పోరాడుతుంటే చట్ట విరుద్ధమంటూ కేసులు పెట్టి అధికార పార్టీలు వారే ఆందోళనలకు పూనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పథకం ఇంత వరకు అమలు చేయకుండా నాన్చిన టిఆర్ఎస్ ప్రబుత్వం ప్రస్తుతం ఇంటి జాగ ఉన్న వారికి మూడు లక్షలు మాత్రంఏ ఇస్తామనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పెరిగిన ధరలతో కనీస అవసరాలు తీర్చుకోవడం గగనమవుతున్న తరుణంలో ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షలు ఎందుకు సరిపోవని పేదలు నిలువ నీడ లేక ప్రబుత్వ స్థలాల్లో సంవత్సరాల తరబడి తలదాచుకుంటున్న పట్టాలు ఇవ్వకపోగా మరోవైపు ప్రభుత్వ భూములు అన్ని ఏదేచ్చగా కబ్జాలకు గురై అమ్మకాలు కొనుగోళ్లు చేస్తున్నా పట్టించుకునే




నాథుడే లేడని నిబంధనల విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న అధికార యాంత్రాంగం కనీస చర్యలు లేవన్నారు. అనంతరం ఆర్డీవోకి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటి సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, జిల్లా కమిటీ సబ్యులు ఎల్లబోయిన రాజు, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, సీతారాములు, దామ సాంబయ్య, డివిజన్ కమిటీ సభ్యులు మార్త నాగరాజు, మోటం సురేష్, తడుక కౌసల్య, జన్ను జమున, కుక్కల యాకయ్య, సదానందం, బాబురావు, పద్మలతో పాటు పేదలు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక దారి కోసం రగడ

### స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
స్మశానన వాటిక వద్దకు పోవడానికి దారి విషయంలో ద్వారకపేట గ్రామస్తులకు అదే గ్రామానికి చెందిన ఓ పత్తి మిల్లు యజమానికి మధ్య బాట విషయమై శుక్రవారం వాగ్వివాదం చేటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ద్వారకపేట గ్రామ శివారు సర్వే నెంబర్ 234లో రెండు ఎకరాల 21 గుంటల స్థలంలో స్మశాన వాటికను గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు. కాగా ఈ స్మశాన వాటికను ఆనుకొని 254 సర్వే నెంబర్‌లో బొట్ల రాజిరెడ్డికి పత్తిమిల్లు ఉంది. కాగా గత కొద్ది సంవత్సరాల నుంచి గ్రామస్తులు మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించడానికి పత్తి మిల్లు ముందు ఉన్న దారి గుండా పోతున్నారు. కాగా ఇటీవల రాజిరెడ్డి స్మశాన వాటికకు దారి కాదని ఇది నా సొంత స్థలమని ఈ దారి గుండా ఎవరు పోవద్దని అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులందరు ఏకమై స్మశాన వాటికకు దారి ఇదేనని ముమ్మాటికి ఈ దారిగుండానే స్మశాన వాటికకు పోతామని హెచ్చరించారు. శుక్రవారం స్మశాన వాటికలో పనులు జరుగుతుండగా జెసిబి, ఇతర వాహనాలను అడ్డుకోవడంతో గ్రామస్తులకు, రాజిరెడ్డికి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. దీంతో మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి, వెంకటస్వామి, తహసీల్దార్ రాంమూర్తి, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌తో పాటు స్థానిక సిఐ పులి రమేష్‌తో పాటు ఎస్ఐ రవీందర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గ్రామస్తులు తమకు స్మశాన వాటికకు దారి కావాలని వేడుకోగా అందుకు రాజిరెడ్డిని దారి వదలాలని అధికారులు చెప్పడంతో తాను పత్తిమిల్లు కోసం స్థలాన్ని కొనుగోలు చేశామని ఇంత కాలం గ్రామస్తులకు



సహకరించాలని ఉద్దేశంతో మృతదేహాలను ఈ దారిగుండా పోనించారని కొన్ని సందర్భాలలో శవాలను పత్తి గేటు ముందు దింపి కార్యక్రమాన్ని నిర్వహించడం టపాసులు పేల్చడం జరిగిందని మిల్లులో టన్నుల కొద్ది పత్తి బ్లేడ్లు ఉంటాయని టపాసులు పేల్చే సమయంలో ప్రమాధం జరిగితే రూపాయలు లక్షల ఆస్థి నష్టం జరిగే ప్రమాధం ఉన్నందున తాను ఈ దారిగుండా పోనివ్వడానికి అంగీకరించనని అధికారులను వేడుకున్నారు. దీంతో అధికారులు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.

# అమీనాబాద్‌లో క్రీడా పోటీలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
మండలంలోని అమీనాబద్ గ్రామంలో ఈ నెల 25, 26వ తేదిల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ జాటోతు వినోద్‌నాయక్ పేర్కొన్నారు. గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు, యువకులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాలని ఉద్దేశంతో ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కబడ్డీ, వాలిబాల్, షటీల్, రన్నింగ్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేనందున ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం 9390263578, 9502014763 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ



**నర్సంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
వినియోగదారుల కమీషన్లలో కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వ ప్రత్యేక కృషి చేస్తున్నదని క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫేసర్ డా.రదంసింగ్ ఠాకూర్ అన్నారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలో బాలాజీ డిగ్రీ పీజీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని డిసిఐసి అధ్యక్షుడు గిరగాన్ని సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు అధ్యక్షతన జరిగిన సదస్సుకు ప్రముఖ రచయిత కళాకారులు వలంపట నాగేశ్వరరావు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శ్రావణ్‌కుమార్ మైస వసంత అతిథులుగా హాజరై మాట్లాడారు. కోసం 2019లో రూపొందించిన చట్టం బహుళ ప్రయోజన కరిగా ఉందన్నారు. చట్టపంపై అవగాహన పెంచుకొని కేసులను సత్వరం పరిష్కరించుకోవాలని మోసపోయిన నష్టపోయిన సందర్భాలలో పరిసరాలను సులువుగా పొందవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం జిల్లా బాధ్యులు నాగెల్లి సారంగం సర్వేశం, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# టార్గెట్ బాల్ స్టేట్ మీట్‌కు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థి

**ఖానాపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



ఖానాపురం మండల కేంద్రానికి చెందిన స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థి తలగంపల రుత్విక్ జిల్లా స్థాయి టార్గెట్ బాల్ అటల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన చేసినందుకు గాను స్టేట్ లెవల్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దూలం రాజేందర్ తెలిపారు.ఈ సందర్భంగా స్టేట్ లెవల్‌కు ఎంపికైన రుత్విక్‌ను ఆదివారం నాడు నర్సంపేట మినీ స్టేడియంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి రుత్విక్ మాట్లాడుతూ నేటి నుండి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో జాతీయ స్థాయి టార్గెట్ బాల్ ఆటల్లో ఆడటానికి తెలంగాణ రాష్ట్రం తరపున వెళ్తున్నట్లు తెలిపారు.తనను ఆటల్లో ప్రోత్సహించినందుకు పీఈటి, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్న రుత్విక్‌ను ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అభినందించి,ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మర్రి కవితా-రామస్వామి, బోడ భారతి-పూలునాయక్, ఖానాపురం ఉపసర్పంచ్ మేడిద కుమార్, మాజీ సర్పంచ్ తక్కెలపల్లి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, నాయకులు ప్రసాద్, జటంగి నాగరాజు, గుండ్లపల్లి విజయ్, గంగాపురం రాజు, వడ్డే రాజశేకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి సొసైటి డైరెక్టర్ రాజీనామ



**చెన్నారావుపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సొసైటి డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం లో మొదటి నుండి ఉన్నటువంటి వీరారెడ్డి ఎల్లప్పుడు గ్రామస్థాయి నుండి కార్యకర్తలు అందుబాటులో ఉంటున్నారు. అలాంటి వ్యక్తి సొసైటి డైరెక్టర్‌గా గెలుపొంది నప్పటికి పార్టీలో తగిన ప్రాధాన్యత లభించడం లేదం టూ కొంత కాలంగా అసంతృప్తికి లోనయ్యారు. ఇదే క్రమంలో తాజాగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వలరోనే తన మిత్రులతో సమావేశమై చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటించడం జరుగుతుందన్నారు.

# కేంద్రం కక్షపూరిత విధానాన్ని విడనాడాలి

◆ఉపాధిహామీ నిధులను వెనక్కి పంపడం సిగ్గుచేటు ◆ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ◆రైతుల ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం ◆రైతుల జోలికేస్తే నిలబడి కొట్లాడుతాం ◆ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్




**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కక్షపూరిత ధోరణిని విడనాడాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బసవరాజు సారయ్య మాట్లాడుతూ త్వరలోనే దేశానికి బిజెపి పీడ విరగడవుతుందని, సిఎం కేసిఆర్ సారథ్యంలో వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. దీనిని జీర్ణించుకోలేక మోడీ ప్రభుత్వానికి కడుపు మంటగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో చేపల ఆరబోతకు కల్లాల నిర్మాణం జరుగుతుంటే తెలంగాణ రాష్ట్రంలో రైతులు పంట ఆరబెట్టేందుకు నిర్మించుకున్న కల్లాలకు నిధులు ఇవ్వబోమని అనడం తెలంగాణపై వివక్షకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్లతో వ్యవసాయానికి మౌళిక వసతులు కల్పిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని దానికి చట్టం తెస్తామని మోడీ గద్దెనెక్కగా ఆ విషయం ప్రక్కన పెట్టారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతులకు రైతు బందుకు రూ. 58 వేల కోట్లను అందించిన కేంద్రం కిసాన్ సమ్మాన్ యోజన పథకంలో భాగంగా ఏడాదికి రూ. 6 వేల కోట్లు అందిస్తామని గొప్పలు చెప్పుకొని తొలి విడతలో 1.84 కోట్లను ఇచ్చి 2022 నాటికి రైతుల సంఖ్యను కుదించి 3.87 కోట్లను మాత్రమే పంపిణీ చేసిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోడీ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసేందుకు కంకణం కట్టుకున్నట్లు వ్యవహరిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ మాటాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కష్టాలను ఎరిగి కల్లాలను నిర్మించుకోవాలని రూ. 151 కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేస్తే ఇప్పుడు వాటికి నిధులు తిరిగి ఇవ్వమని అనడం సరికాదని ఆయన తెలిపారు. ఉద్యమాలు చేయడం కొట్లాడటం తెలంగాణ ప్రజలకు తెలుసని, కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రగతిని అడ్డుకుంటున్నారని బిజెపి కేంద్ర ప్రభుత్వం రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఉపాధిహామీ రంగాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని అన్నారు. ఏపి, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల్లో ఉపాధిహామి పథకంలో భాగంగా కళ్లాల నిర్మాణం జరుగుతుందని కానీ తెలంగాణ లో కళ్లాల నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఆయన ఆరోపించారు. 60 సంవత్సరాలు నిండిన రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు జడ్పీటీసీ సకినాల భవాని, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, కొమ్మర బోయిన వేణు, సూరపనేని సాయి బాబు, గడదాస్ సునీల్ కుమార్, సుబ్బుల సమ్మయ్య, రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, ఎంపీపీలు బుర్ర రజిత సమ్మయ్య, సూడి శ్రీనివాస్ రెడ్డి, అంతటి విజయ, గొంది వాణి, జడ్పీటీసీలు పాయం రమణ, గై రుద్రమ దేవి అశోక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, నాయకులు వలియా బీ, శ్రీదేవి, తాహెర్ పాషా, స్వరూప, స్వామి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు గొర్రె సమ్మయ్య, చెన్న విజయ్, రమేష్, గోవర్ధన్, ఆదిరెడ్డి, మేరుగు సంతోష్, చిన్ని కృష్ణ, శ్రీను, ప్రజాప్రతినిధులు,

# లైబ్రేరియన్ కొందడపానీ సేవలు మరువలేనివి!

●శోక సముద్రంగా మృతుని అంతక్రియలు ●ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, మేడారం పూజర్లు, పాత్రికేయులు, గ్రామస్తులు ●మంచి పుస్తకాల నేస్తన్ని కోల్పోయమని కన్నీరు పెట్టిన కాలేజి, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ●మంచి మిత్రుడిని కోల్పోయమని జిల్లా గ్రంధాపాలకులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామల ప్రజలకు విద్యార్థులకు గ్రామస్తులకు అల్లం కొందడపానీ అందిస్తున్న సేవలు మరువలేని విధంగా మారాయి. తాడ్వాయి మండల కేంద్రంలో లైబ్రేరియన్గా పనిచేస్తున్నారు. గ్రంధాలయంలోని పుస్తకాల కథనంలో గ్రామస్థాయి నుంచి ప్రపంచ వ్యాప్తంగా కలిగినటు వంటి విజ్ఞానన్ని నేర్చుకోవడం జరుగుతుంది. ఈ గ్రంధాలయనికి విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, పలు గ్రామాల ప్రజలు, ఉద్యోగులు వచ్చి చాలా విషయాలను నేర్చుకుంటారు. ఉన్నటుండి అనారోగ్యనికి గురిఅవ్వడం బాధకరం అన్నారు. లైబ్రేరియన్గా కాకుండా అనేక గ్రామాలలో ఇల్లలో పేరుకుపోయిన విద్యుత్ మరమత్తుల పనులు



చేసేది. విద్యుత్ సౌకర్యం నిలిచిన చాలా ఇండ్లలో పనులు చేసి చీకట్లో ఉండకుండా విద్యుత్ వెలుగును నింపేదాని కొనియాడారు. తాడ్వాయి నరసింహాపురం, ఇంధీరనగరం, మేడారం గ్రామాలలో కామారంలోని ఇండ్లలో కరెంటు పనులు చేసేది. శుక్రవారం చనిపోవడంతో కొందడపానీ అంతక్రీయలు నిర్వహించారు. శోకసముద్రం వలనే అంతక్రీయలు సాగాయి. ప్రజా ప్రతినిధులు, పలు గ్రామల ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రాంధాపాలకులు, ఉద్యోగులు, మేడారం పూజర్లు, సిద్దబోయిన జాగ్గ రావు, సిద్దబోయిన అరుణ్, యలం విక్రమ్, బంగారు చక్రపానీ, మాజీ జడ్పిటీసీలు,మండల అధ్యక్షులు, తుడెం దెబ్బ నాయకులు, కాలేజీ విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు హాజరవ్వగా అంతక్రీయను జాతరను తొలగించే విధంగా సాగాయి. ఇతనీకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లి వృద్ధురాలు సోదరుడు ఉన్నారు.

## బిజెపి నుండి బిఆర్ఎస్ లోకి 100 మంది కార్యకర్తలు

**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలోని బిజెపి ప్రధాన కార్యదర్శి జనగాం లక్ష్మీపతి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో తిప్పని సమ్మయ్య, మహేష్, సత్యం, శ్రీను, సుమన్, రాజు తదితరులు ఉన్నారు.



## ములుగు వార్త

# పెన్షన్లు, ఈజీఎస్ లేబర్ పేమెంట్ ఫెండింగ్‌లపై వివరణ కోరిన ఇంచార్జి అడిషనల్ కలెక్టర్

పంచాయతీ కార్యదర్శిని యదావిధిగా కొనసాగించాలని వినతి



**ఏటూర్నాగారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయాన్ని ములుగు జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్, డీఆర్డీవో నాగ పద్మజ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ సిబ్బందిని పెన్షన్ల ఫెండింగ్ మరియు అప్లికేషన్‌లు లాగిన్ కాకపోవడంపై అ లాగే ఈజీఎస్ లేబర్ పేమెంట్ మేనెల ఫెండింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏటూర్నాగారం వార్డు సభ్యులందరూ ఏటూర్నాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్‌ను యదావిధిగా విధులలో కొనసాగించాలని కోరుతూ వార్డు సభ్యులు ఇంచార్జి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ డిప్టేషన్‌ను రద్దు చేసి వాజేడు మండలంలోని చింతూరు కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అశోక్‌ను ఏటూర్నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారని, దీని ని వెంటనే రద్దు చేసి రంజిత్ కుమార్‌ను యదావిధిగా ఏటూర్నాగారం పంచాయతీ కార్యదర్శిగా కొనసాగించాలని కోరారు. తక్కువ వ్యవధిలోనే పంచాయతీ కార్యదర్శులను మార్చడం వల్ల అబివృద్ధి కుంటు పడుతుందని అలాగే ఏటూర్నాగారం గ్రామ పంచాయతీ 1/70 యాక్టు వల్ల ఇళ్ల సమస్యలు, భూ సమస్యలు చాలా కోర్టు పరిధిలో ఉన్నాయని, వీటపై అవగాహన కలిగిన ప్రస్తుత కార్యదర్శి రంజిత్ కుమార్‌ను యదావిధిగా విధులలో కొనసాగించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్ల అరుణ, అశ్విని, వార్డు మెంబర్లు శ్రీనివాస్, స్వరూప, రంజిత్ కుమార్, నాగరాజు, మానస, మల్లక్క, నాగ సాగర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సుధాకర్‌కు జాతీయ సేవారత్న అవార్డు



**ములుగు, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** ములుగు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళుతూ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన నేతావత్ సుధాకర్ జాతీయన సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన హైదారాబాద్‌లోని సిటి సెంట్రల్ కల్చరల్ హాల్‌లో స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ డా. ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ మహాకవి మునిమనుమడు కాపూరి శ్రీనివాస్ శర్మ, గూడురు చెన్నారెడ్డి, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ డా. మొగుళ్ల భద్రయ్య, మానవ హక్కుల నేత నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

నూతన గనుల ఏర్పాటుతో ఏరియా అభివృద్ధి
ఆడంబరంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు
ఉత్సవాలకు హాజరైన ఎంఎల్ఏ దంపతులు
ఘనంగా సింగరేణి ఆవిర్భావ వేడుకలు

**భూపాలపల్లి, డిసెంబర్23, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా అభివృద్ధికి సమిష్టి అవసరమని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడకల్లో భాగంగా బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జీఎం శ్రీనివాసరావు ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పటిష్టతకు కారణమైన కార్మికులకు యాజమాన్యం ప్రతి ఏటా లాభాల వాటాను దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు చెల్లించని విధంగా అందజేయటం జరుగుతుందని వెల్లడించారు. ఇందులో భాగంగా 2021=22 ఆర్థిక సంవత్సరంలో 30 శాతం వాటాను అందజేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం సింగరేణి సంస్థ తన స్పూర్తిని ప్రతిబింబించే విధంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కంటే మెరుగైన లక్ష్యాలను సాధిస్తూ బంగారు తెలంగాణ సాధనలో ముందున్నదని వెల్లడించారు. సుమారు 134 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి 24 అండర్‌గ్రౌండ్, 18 ఓపెన్‌కాస్టు గనులతో సుమారు 43 వేల మంది ఉద్యోగులతో మెరుగైన అభివృద్ధిని సాధిస్తూ దేశంలో ముందంజలో ఉందని, ఇందుకు మనందరం గర్వపడాలని అన్నారు. ప్రతి ఏటా రికార్డులను సొంతం చేసుకుంటూ నూతన ఒరవడితో ముందుకు సాగుతుందని, బొగ్గు వినియోగదారులకు నాణ్యత కలిగిన బొగ్గును అందిస్తూ దేశంలో అగ్రగామిగా నిలవటం సంతోషకరమన్నారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు నష్టాలతో నడుస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మిక సంక్షేమంకు సంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా నూతనంగా 994 క్వార్టర్స్ నిర్మాణం జరుగుతుండగా త్వరలో కార్మికులకు అందజేస్తామని వెల్లడించారు.

### గని కార్మికుల కోసం సీఎం వరాలు...

### ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

సింగరేణి కార్మికుల కోసం సీఎం కేసీఆర్ అనేక వరాలను ఇవ్వటం జరిగిందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి పిలుపు మేరకు ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని కార్మికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సదూపాయాలను కల్పించటం జరిగిందని అన్నారు. కార్మికులకు అవసరమైన క్వార్టర్స్‌ను సీఎం చొరవతో నిర్మించటం జరగుతుందని అన్నారు. అంతే కాకుండా కార్మికుల కోసం ఇతర సదూపాయాలను కల్పించటం జరుగుతుందని ఎంఎల్ఏ వెల్లడించారు. మౌళిక సదూపాయల కల్పనతో పాటు ఇతర సౌకర్యాలను సీఎం సహకారంతో చేయటం జరుగుతుందని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వివరించారు.

### గనుల వద్ద వేడుకలు

సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని పలు గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిర్వహించిన ఉత్సవాల్లో అధికారులు, ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఏరియాలోని కేటికే 1,5,6,8,ఓసీపీ02,03, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా గనులకు చెందిన అధికారులు సింగరేణి పతాకంను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.

### స్టాల్స్ ఏర్పాటు... ఆసక్తిగా తిలకించిన కార్మిక కుటుంబాలు

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, ఇతర అధికారులతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంకు హాజరైన జీఎంకు స్కౌట్ అండ్ గైడ్స్, ఎస్అండ్‌పిసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, సేవా అధ్యక్షురాలు మాదవి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై సింగరేణి పతాకంను ఎగురవేశారు. అంతకు ముందుక బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళు అర్పించారు. అనంతరం మైనింగ్ టెక్నికల్ స్టాల్, ఐటి డిపార్ట్‌మెంట్, సేవా సమితి స్టాల్స్, ఎన్విరాన్‌మెంటల్, ఫారెస్ట్, పర్యావరణ, కమ్యూనికేషన్ సెల్ తదితర ఫుడ్ స్టాల్‌లను ఇతర అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, గ్రూప్ ఆఫ్ ఏజంట్ టి వెంకట్రామిరెడ్డి, ఎన్ వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, డిజిఎం సివిల్ సత్యనారాయణ, డిజిఎం కవీంద్ర, ఏజిఎం రామలింగం, జోతి, శివకేశవరావు, శ్యాంప్రసాద్, వసంత్‌రావు, సాదన్, శ్రీనివాసకుమార్, అనురాధ, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు బడితెల సమ్మయ్య, మోటపలుకుల రమేష్ తదితరులు పాల్గోన్నారు.

### అలరించిన ప్రదర్శనలు

పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థతో పాటు ఇతర సంస్థలు చేపట్టిన పలు ప్రదర్శనలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా ఉత్తమ కార్మికులతో పాటు ఉత్తమ ప్రదర్శనలు చేసిన కార్మికుల కుటుంబాలకు, సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా పలు రకాల పోటీలు నిర్వహించగా విజేతలుగా నిలిచిన వారికి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జీఎం బళ్లారి శ్రీనివాసరావులు బహుమతులను అందజేసి సత్కరించారు.





# ఘనంగా పి.వి వర్ధంతి ఉత్సవాలు



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23:**
భారతదేశ మాజీ ప్రధాని పాముల పర్తి వెంకట నరసిహారావు వర్ధంతి సంధర్భంగా మండలంలోని వెంకటేశ్వర కాలనీలో మనోహర్ రావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిదిలుగా వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ స్థానిక 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరయ్యారు, ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో పివి నరసిహారావుకు చెరగని ముద్ర ఉందని, సామాన్య రైతు బిడ్డగా జన్మించి భారతదేశ ప్రధానిగా భాద్యతలు చేపట్టడం అలాంటి మహానుభావుడు మన తెంలంగాణ వాడు కావడం గర్వకారణం అన్నారు. పలు భాషా కోవిధుడని బహుముఖ ప్రజ్ఞాశాలిగా తనకంటూ గుర్తింపు సంపాదించు కున్నాడని దేశాన్ని ఆర్థిక స్థితి గతుల నుండి కాపాడిన మేధావిగా గుర్తించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందరన రాజ్, ఆత్మ జిల్లా చైర్మన్ కందుకూరు చంద్రమౌళి, మీసం సురేంధర్ రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీలకు భవణాలు మంజూరు కృషి ఎమ్మేల్యేకు రుణపడి ఉంటాం బూర్గుల రామారావు

**ఎల్కతుర్తి, ప్రభాతవార్త :**



మండలంలో నూతనంగా ఏర్పడిన వివిద గ్రామ పంచాయితీలకు స్వంత భవణాలకు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మేల్యేకు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు సర్పంచుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మేల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్వంత భవనాలు మంజూర చేయడం సంతోషంగా ఉందని ఎల్కతుర్తి, కోతుల నడుమ, దండేపల్లి, ఇందిరానగర్, శాంతినగర్, పెంచికల పేట, తదితర గ్రామాలకు ప్రతి ఒక్కో గ్రామానికి ఇరువై లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, వివిద గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

## ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :**
ఏసుక్రీస్తు బోధనలు అందరికి అనుసరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేయూ దూరవిద్య కేంద్రంలో ఎస్‌డీఎల్‌సీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులసంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కొట్టే భాస్కర్, పొలెపాక ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈందర్భంగా ఎమ్మెల్యే రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘంజనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లాశ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కేయూ సీడీసీడీ డీన్, ఎస్‌డీఎల్‌సీ జాయింట్ డైరెక్టర్ ప్రొ.వల్లూరి రామచంద్రం, దూరవిద్య పీఆర్‌వో డాక్టర్ సంగాల ఎఫ్రిమ్‌రాజ్, డాక్టర్ ఆకునూరి సుదయ్యా, బి.గోపి,స్వామి, రమేష్, భాస్కర్, నరేష్, వంగాల సుధాకర్, బొట్ల మనోహర్ పాల్గొన్నారు.

## మండల డీలర్ సంఘం

# అధ్యక్షుడిగా ఎస్‌డి చాంద్ భాషా

**భీమరదేవర పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 23:**



భీమరదేవర పల్లి మండల డీలర్ సంఘం అధ్యక్షుడిగా ఎస్‌డి చాంద్ భాషాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిదిలోని డీలర్ల సంఘం ఎన్నికల అదికారిగా జైపాల్ రెడ్డి ఆద్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా ఎస్‌డి చాంద్ భాషా, ఉపాధ్యాక్షుడిగా గనవెల్లి కళావతి, సెక్రెటరిగా గాజుల సతీష్, కోశాదికారిగా వేముల రాజు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మండల పరిదిలోని డీలర్ల సమస్యలను ప్రబుత్వం దృష్టికి తీసుకు పోయి పరిష్కరిస్తానని తోటి డీలర్లకు చేయూతను ఇస్తానని అన్నారు. ఈ సంధర్భంగా జటజ్పుఇటీసి వంగ రవి, స్థానిక సర్పంచ్ మాడుల కొంరయ్య, సీనియర్ నాయకులు నవాబ్ పాషా తదితరులు అభినందించారు.

# మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ

## కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్

**మామునూర్ ప్రబాతవార్త డిసెంబర్23:**
క్రిస్మస్ పండుగ పర్వదినం సంధక్బంగా డివిజన్‌లోని పారిశద్ద కార్మికులకు 41వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ బట్టల పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి పండుగలు కుల మతాలకు అతీతంగా నిర్వహించు కుంటారిని పారి శుద్ధ కార్మికులు సంతోషంగా జరుపు కోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మైదం శేఖర్, డివిజన్ మహిళా ఉపాధ్యాక్షురాలు వడ్డేపల్లి విక్టోరియా, ఉధ్యమకారులు ఈద ప్రభాకర్, సరేష్, సానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకన్న, జవాన్లు కృష్ణ, కిరణ్, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పులో క్రిస్మస్‌సంబరాలు

## ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ కానుకల పంపిణీ

## పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే, ఎంపీ ఎమ్మెల్సీ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
పేద ప్రజల కోసమే పనిచేస్తున్న ప్రభుత్వంగా ప్రజల కష్ట సుఖాలు తెలిసిన నేత సీఎం కేసీఆర్ అని పేదింటి పండగలు సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో క్రిస్మస్ కానుకల పంపిణీ చేస్తూ యేసు ఆశీర్వాదంతో ప్రజలంతా బాగుండాలని, ప్రతి ఇంట సంతోషాల మధ్య ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ లేబర్ కాలనీలోని సీబీసీ చర్చ్ మైదానంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న పేదలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బట్టలు పంపిణీ చేసిన ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలందరికీ ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు కుల మత భేదం లేకుండా అందరూ సంతోషంగా జరుపుకుంటారని యేసు ప్రభువు బోధనలు ఆచరణీయం ప్రతి ఒక్కరూ దయ క్షేమ గుణం కలిగి ఉండాలని ఆయన ప్రబోధించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో క్రిస్టమస్ పండుగకు పేదలకు బట్టలు పంపిణీ చేపడుతున్నారు. కులమతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవిస్తూ అందరిని సమానం చేసే ఏకైక నాయకుడు కేసీఆర్, ముస్లీంలకు రంజాన్, హిందువులకు బతుకమ్మ క్రైస్తవులకు క్రిస్టమస్ పండుగ సందర్భంగా కానుకల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని, గొప్ప మనసున్న మహానేత సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుతుపున్నామన్నారు. కేసీఆర్ ఆలోచనలు పేదలకు అనుగుణంగా ఉంటాయని ప్రజల గురించి ఆలోచించే గొప్ప వ్యక్తి కేసీఆర్ దళితుల కోసం దళిత బంధు తీసుకొచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ యేసయ్య ఆశీర్వాదంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే నరేందర్ ఆకాంక్షించారు. కులాల మధ్య మతాల మధ్య బీజేపి చిచ్చు పెడుతుందని గతంలో కాశిబుగ్గలో పాస్టర్లపై బీజేపి గుండాలు దాడులు చేసి గొడవలు సృష్టించారని, హిందూ ముస్లీం క్రిస్టియన్ అందరూ కలిసి ఉండే నియోజకవర్గం ఈ తూర్పు నియోజకవర్గం లని మతాలతోని కులాలతోని రాజకీయం చేసే ఏ నాయకున్నీ మన దరిదాపుల్లోకి రానియకూడదని దేశంలో దళితులపై బీజేపి అవలంభిస్తున్న విధానాలు, చేస్తున్న దాడులు ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ కోరుకునేది ఈ కులతత్వ మతత్వ పార్టీల నుంచి రక్షించుకోవడానికి పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని కాలాన్ని లెక్కపెట్టేది క్రీస్తు పూర్వం క్రీస్తు తరువాత అని నామకరణం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, పాస్టర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## నగరమేయర్, కమీషనర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన అదనపు కమీషనర్





**పోచమ్మమైదాన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**
బల్దియా అదనపు కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా అదనపు కమీషర్ అనిస్‌ఉర్ రషీద్ శుక్రవారం మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ పి. ప్రావీణ్యలను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ కమీషనర్‌లు అదనపు కమీషనర్‌కు అభినందనలు తెలియజేశారు.

## మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 23:**
మండలంలోని కడిపికొండ గ్రామంలో బిజెపి ముఖ్యకార్యర్తల సమావేశం మండల అద్యధ్యక్షుడు సంతోష్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా హన్మకొండ జిల్లా బిజెపి ఇంచార్జి మురళీధర్ గౌడ్, అధ్యక్షురాలు రావు పద్మ పాల్గొని కార్యకర్తలకు, నాయకులకు దశ ధిశ నిర్ధేశించి వారు మాట్లాడుతూ గ్రామాలలో పార్టీని బలోపేతం చేయడానకి కార్యకర్తలు కృషిచేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేల చూడాలని సూచించారు. బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సమిష్టి కృషితో ముందుకు మెల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, నియోజక వర్త కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివన్న, వరంగలన పార్లమెంట్ కన్వీనర్ తాళ్ళపెల్లి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శులు జయంతి లాల్, సదానందం గౌడ్,



మాజీ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కిషాన్ మోర్చా అధ్యక్షుడు పట్టాభి రెడ్డి, సీనియర్ నాయకులు గోపు రాజ కుమార్, దూలం సురేశ్, బోల్ల అంకూష్, సుధర్శన్ రెడ్డి, తాల్ల పెల్లి నరేష్, రాజు, శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, ఒజ్జా కుమార్, రింజీత్, శివ, రాజేష్, కృష్ణ, గణేష్, లక్ష్మణ్, చందర్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త పోరాటాలతోనే హక్కులు సాదించుకోవాలి

### సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు




**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 23:**
ఉమ్మడి వరంగల్ జిల్లా హన్మకొండలో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటి సమావేశం శుక్రవారం నిర్వహంచారు. ఈ సమావేశానికి సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోతు రాంబాబు నాయక్, ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ హక్కులు సాదించు కోవాలంటే సంయుక్త పోరాటాలే శరణ్యమని అన్నారు. రాజకీయాలకు సంఘాలకు అతీతంగా పోరాటాలు చేయాలని ఫిబ్రవరి 15న నిర్వహంచే సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారితంగా సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రవేశ పెట్టిన తీర్మానాలు ప్రతి జిల్లాకు సేవాలాల్ సేన వేడుకలు నిర్వహించడానికి పది లక్షల రూపాయలు విడుదల చేయాలి, గిరిజన సమస్యలను హక్కులను రాజ్యాంగ బద్ధంగా పరిష్కరించు కొనుటకు ఎస్టీ కమీషన్ ప్రకటించాలి, ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్‌రూమ్స్ నిర్మానం కొరకు మూడు లక్షలకు బదులుగా ఐదు లక్షల రూపాయలు చెల్లించాలి, తెలంగాణలో గిరిజన విశ్వ విద్యాలయం నిర్మానం వెంటనే ప్రారంభించాలి, ప్రభుత్వం ప్రకటించిన గిరిజన భంధు వెంటనే అమలు చేయాలి, ఈ డిమాండ్ల అమలుకోసం ఈ నెల 27న అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు ప్రభుత్వంపై వత్తిడి పెంచేందకు వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానించారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొనసోతు మురళి నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జరుపుల వీరస్వామి నాయక్, త్రిసభ్య కమిటి సభ్యులు చినబాబు నాయక్, ప్రేమ్ చంద్ నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిభాయ్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు హీరాలాల్ నాయక్, హన్మకొండ జిల్లా కమిటి సభ్యులు రాజు నాయక్, అనిల్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, వెంకటేష్ నాయక్, రామకృష్ణ నాయక్, పాల్గొన్నారు.

## జిల్లా కార్మికుల నాయకుల ముఖ్య సమావేశం

### హాజరైన రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం



**మామునూర్ ప్రబాతవార్త డిసెంబర్23:**
తెలంగాణ భవన నిర్మాణం రంగాల కార్మిక సంఘం జిల్లా నాయకులతో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎండి సాధిక్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం హాజరై మాట్లాడుతూ నిర్మాణం రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తప్పనిసరి లటర్ కార్డు తీసుకోవాలని అన్నారు. కష్టం చేసి జీవణం సాగిస్తున్న కూలీలందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు రిన్యూవల్ చేసుకోవాలని అన్నారు. కూలీలు నిర్లక్ష్యంగా ఉంటే దలారీలు పెట్రేగి పోతున్నారని నిజమైన కార్మికులు చెల్లిస్తున్న ఆన్సూరెన్స్ పొమ్ము కార్మికులకు చెదాలని ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆన్‌లైన్ల విధానంతో కార్మికుల పోమ్ము దొంగల పాలు అవుతుందని అన్నారు. భవణ నిర్మాన రంగంలో పని చేస్తున్న ప్రతి కార్మికుడు హన్మకొండ జిల్లా కార్యాలయంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ప్రతి కార్మికుడు ఒకటో తారీఖున సెలవు పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కో ఆపరేటివ్ సోసైటీలో సభ్యత్వం తీసుకుని ప్రభుత్వం నుండి వచ్చే బెన్ఫిట్ పొందాలని కోరారు. ఈ కార్యమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివన్న, టౌన్ అధ్యక్షుడు సిరికొండ బిక్షపతి, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొండన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికుమార్, టౌన్ ప్రధాన కార్యదర్శి గంగాదరి రాజు, టౌన్ కోశాదికారి రఘుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు ఎం.రవి, దుగ్యాల సుధాకర్, గుర్రాల సదానందం, గౌరీ బాలరాజు, లింగన్న, రాజు, సదయ్య, శ్రావణ్, అన్ని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు అవసరం

### జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమోద్దీన్

**మామునూర్ ప్రబాతవార్త డిసెంబర్23:**
భవణ నిర్మాన రంగాల కార్మికులకు లేబర్ కార్డులు అతి ముఖ్యమని బి.ఎన్.ఆర్.కె.ఎస్ హన్మకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి మహ్మద్ అజీమోద్దీన్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డుల ద్వార ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందుతారని కార్మికులు పనులు చేసే క్రమంలో ప్రమాదాలు పొంచి ఉంటాయిని అన్నారు. మలకపల్లి గ్రామంలో నిర్మాన రంగానికి చెందిన కార్మికులకు లేబర్ కార్డులు రిన్యూవల్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శులు జేరిపోతుల బిక్షపతి, తాటికాయల శంకర్, గ్రామ మాజీ అధ్యక్షుడు తాటికాయల వెంకట స్వామి, తాటికాయల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం

**ఐనవోలు,ప్రభాతవార్త**
మండలంలోని కొండపర్తి గ్రామానికి చెందిన బత్తిని రాజుగౌడ్ ఇటీవల మృతి చెందాడు.శు క్రవారం మృతుడి కుటుంబ సభ్యులను రిటైర్మెంట్ టీచర్ నీరటి వెంకటనర్సయ్య సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించారు. పరామర్శలో శేఖర్, రాజిరెడ్డి, శ్యాంసుందర్, వెంకన్న, మధుకర్, ఉపేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ వైఖరిపై రైతులచే మహాధర్నా



**- రైతులను వంచిస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**-ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్షకడుతుందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జనగామ జడ్పీచైర్మన్, జిల్లాపార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం రైతులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. ఈమహాధర్నా కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నంపెడుతున్న రైతన్నలకు జాతీయ రైతుదినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. రైతు దినోత్సవం రోజు రైతులకోసం నిరసన తెలుపడం చాలా బాధకరమైందని, దేశానికి అన్నంపెట్టేది రైతన్నలన్నారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో రైతన్నల పరిస్థితి ఎలా ఉందో చూశామని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతన్నలకు ఉచితకరెంటు, రైతు బంధు, రైతుబీమా ఇచ్చి రైతులకోసం కృషిచేస్తు న్నారని అన్నారు. రైతన్నలకోసం సాగునీటికోసం కాళేశ్వరం తీసుకొచ్చి పంటలు పండించుకుంటు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నారన్నారు. రైతుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు తీసుకవచ్చి రైతన్నలకు బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. పండించుకున్న పంటను ఆరబో సుకునేందుకు గాను కల్లాలు ఏర్పాటు చేసి పంట ను అక్కడినుంచే కొనుగోలు చేసేలా ఏర్పాటు చేయించారు. కేంద్రం నుంచి 18బృందాలు వచ్చి కేంద్రం వెచ్చించిన ఉపాధిహామీ పథకానికి సంబంధించిన డబ్బులు వృధాకాకుండా కల్లాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉపయోగించడం చాలా బాగుందని తెలిపిన అవార్డు ఇచ్చిన వారు చివరకు ఈసంవత్సరం మీరు కల్లాలకు ఎందుకు పెట్టిస్తారు అని, మేము వేరే పనులకోసం ఉపాధిహామీ పథకాన్ని పెట్టామని మీరు కల్లాలు ఏర్పాటుచేసేందుకు ఉపాధిహామీ పనులు చేపట్టిన 150కోట్ల రూపాయలను తిరిగి చెల్లిస్తేనే మీకు వచ్చే పదకొండువందలకోట్లు తిరిగి చెల్లిస్తామని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కిరికిరి పడుతుందన్నారు. రైతు కల్లాలు ఇచ్చిన డబ్బులు వారివద్దనుంచే వసూలు చేయాలని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపట్ల ఈ మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకవచ్చిన నల్లచట్టాలను రైతులు తిరగబడితే రద్దుచేసుకుందన్నారు. రైతులు ఆలోచించి ఇలాంటి మోసపూరిత బీజేపీ పార్టీని నమ్మకూడదన్నారు. రైతులతో పెట్టుకున్న వారు ఎవరైనా కనుమరుగైపోతారన్నారు. రాబోయే రోజుల్లో గల్లీనుంచి ఢిల్లీదాకా కొట్లాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# దేశం శాంతి సౌఖ్యాలతో విరజిల్లాలి




**- ఫాదర్ ఆగస్టీన్ రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో క్రిస్మస్ సంబరాలు ప్రారంభమైనట్లు కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి తెలిపారు. కళాశాల అధ్యాపక, ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం డైరెక్టర్ జ్యోతి ప్రజ్వల నతో ప్రారంభమైంది. కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ఏసుక్రీస్తు జన్మవృత్తా ంతంను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడం పలువు రిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమకు ప్రతిరూపం దైవం అని, దేవున్ని స్మరించడం ద్వారా ఒకరినొకరు శాతిని పెంపొందించుకుని సోదర భావం పెంపొందించుకోవాలని సూచిం చారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రేమ, సంతోషం, సేవ దృక్పథంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరికి సూచించారు. అతిథిగా హాజరైన ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ ప్రేమను పంచడం క్రిస్మస్ పండగ ముఖ్య ఉద్దేశమని, అందరు సంతోషంగా జరుపుకునే పండగ అని ఈ సంతోషానికి కారణమైన ఏసు క్రీస్తు జననం, అ దేవుడే సామాన్య మానవుడిగా జన్మం ఎత్తిన శుభసందర్భం అన్నారు. కార్యక్ర మంలో ఫాదర్ ఎస్.బాలశౌరి , ఫాదర్ డాక్టర్ విజయ్‌పాల్, ఫాదర్ జి.ప్రకాష్, పారిస్ ప్రీస్ట్ రెడ్డి పాలెం,ఫాదర్ రాజశేఖర్, ఫాదర్ డాక్టర్ ప్రతాప్ అతిథులుగా పాల్గొన్నారు. ఈసంద ర్భంగా క్రిస్మస్ కేక్ కట్‌చేసి కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించిన కోఆర్డినేటర్ స్వప్న, యాకూబ్, సంతోష్‌కుమారి, అధ్యాపక, విద్యార్థులు బృందాన్ని కళాశాల డైరెక్టర్ ఫాదర్ ఆగస్టీన్ అభినందించారు.

# విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థానంలో ఉండాలి



జనగామ టౌన్, డిసెంబరు23 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో శ్రీసాయివాణి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌పార్టీని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ రమేష్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థానంలో ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండా లని, బాగా చదివి తల్లిదండ్రుల పేరునిలబెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నవాబుపేట ఎంపీటీసీ సిద్దుగౌడ్ పాల్గొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. కార్యక్రమం లో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకుడు అభిగౌడ్, దస్తగిరి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పుగల్లుగ్రామంలో సీపీఐ పార్టీలో భారీగా చేరికలు



జఫర్‌గడ్, డిసెంబరు23 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో వివిధ పార్టీల నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి భారీగా చేరారు. పెంద్యాల సమ్మయ్య, ఎర్రం సతీష్, ఎర్రం మధు, కొడారి రజు, గడ్డి రాజు, ఎల్లయ్య, కొడారి సతీష్, సాంబరాజు మాచర్ల లక్ష్మీనారాయణతోపాటు 52కుటుంబ సభ్యులు చేరడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం కృషి చేస్తున్నా ఎర్రజెండా ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని వెంకట్‌రెడ్డి, పార్టీ మండల సహాయ కార్యదర్శి రడపాక సత్తయ్య, నాయకులు మంద బుచ్చయ్య పాల్గొన్నారు.

# రైతులను సన్మానించిన సర్పంచ్



రఘునాథపల్లి, డిసెంబరు23 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ జయంతి సందర్భంగా మండలంలోని వెల్ది గ్రామంలో జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని పురస్క రించుకుని శుక్రవారం రోజున సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రైతుసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో పాడిపంట అభివృద్ధి చెందినప్పుడే రైతు అభివృద్ధి చెందుతారన్నారు. రైతు అభివృద్ధి చెందినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలోని 20మంది రైతులను ఘనంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, సుధాకర్ నక్కల ఆశయ రాసమల్ల మహాత్మా, నీలం రామాంజనేయులు, కొయ్యడ యాదగిరి, తాడూరి రమేష్ పెండ్లి ప్రతాప్‌రెడ్డి, ఆరెళ్ల సత్తయ్య, దాచెపల్లి లక్ష్మీనారాయణ, కొయ్యడ భిక్షపతి పాల్గొన్నారు.

జనగామ వార్త



## రేషన్‌షాపును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రఘునాథపల్లి, డిసెంబరు23 ప్రభాతవార్త : ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రేషన్‌బియ్యం పంపిణీ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఖిలాషాపురం రేషన్‌దుకాణాన్ని సందర్శించిన కలెక్టర్ దుకాణంలో వినియోగదారులకు అందుతున్న సేవలను స్వయంగా వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని ఆయన అన్నారు. రేషన్‌దుకాణంలో నిబంధనల ప్రకారం అన్ని ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రజల నుంచి ఏమైనా వినతులు స్వీకరించేందుకు వినతుల పెట్టె ఉందా లేదా అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో కలెక్టర్ వెంట సివిల్‌సప్లయ్ అధికారిణి ఎం.రోజారాణి, తహసీల్దార్ మహ్మద్ అన్వర్ ఉన్నారు.

## ఫాస్టర్లు మూఢనమ్మకాలు తొలగించుటకు కృషిచేయాలి



**-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు23 ప్రభాతవార్త : ఫాస్టర్లు మూఢనమ్మకాలు తొలగించుటకు కృషిచేయాలని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని కెఆర్ గార్డెన్‌లో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఫాస్టర్లకు సౌండ్‌సిస్టమ్‌గల స్పీకర్ బాక్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఫాస్టర్స్ దైవసేవలో నిమగ్నమై ఉన్నారన్నారు. వీరిలో చాలామంది ఇబ్బందులలో ఉన్నారని, రాష్ట్రంలోని ఎక్కువమంది దళిత క్రిష్టియన్స్‌గా ఉన్నారన్నారు. సమాజం వారిని దళితుడిగానే చూస్తుందని తెలిపారు. తానురాజకీయాలకు వచ్చి ఏమి సాధించానని అనుకున్నానని, వెనుకకు తిరిగి చూసుకుంటే సంతోషంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యే అయినప్పుడు గ్రామంలోని 125మంది దళితులకు ఇళ్లను ఇచ్చి గ్రామానికి షిఫ్ట్ చేయడం జరిగిందన్నారు. సాయంచేయాలనే తపనతో కడియం ఫౌండేషన్ ద్వారా ఏడు మండలాల ఫాస్టర్స్‌కు 4లక్షల విలువగల 200బైబిళ్లను కొనివ్వడం జరిగిందన్నారు. ఫాస్టర్లకు బాధ్యత ఉండాలని తనవంతు 8లక్షలు, ఫాస్టర్ల వంతు 8లక్షలతో 156సౌండ్‌బాక్సులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్‌చేసి సౌండ్‌బాక్సులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోజనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఉపాధ్యక్షుడు అనుమాల మల్లేశం, ఎంపీటీసీలు బూర్ల లతశంకర్, రజాక్‌యాదవ్, కడియం యువసేన అధ్యక్షుడు ఎలమకంటి నాగరాజు, నియోజకవర్గ ఫాస్టర్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన దివ్యాంగుల నేతలు

పాలకుర్తి, డిసెంబరు23 ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల ముగింపు సభకు శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గం అధ్యక్షుడు శీల అంజయ్య, దామెర రమేష్ తాళ్లపల్లి యాకన్న, గాదరి యాదగిరి, నారగాని యాకన్న, యాత లక్ష్మణ్ రెడ్యానాయక్ పాల్గొన్నారు.




## అభివృద్ధికి పనులకు తాము వ్యతిరేఖం కాదు

**-తాడిచర్ల గ్రామ వార్డు సభ్యులు**



**మల్హార్‌రావు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధి పనులకు తాము వ్యతిరేఖం కాదని తాడిచర్ల ఉప సర్పంచ్ చంద్రయ్య, వార్డు సభ్యులు కుంట సదానందం, లావణ్య, భారతి, పుష్పలత, పద్మ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నట్లు మాట్లాడిన సర్పంచ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాము గ్రామ అభివృద్ధికి పూర్తిగా మద్ధతు పలుకుతున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పాటు తీర్మాణాలు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టడం తగదన్నారు. ప్రతి నెల నిర్వహించాల్సిన సమావేశాలు సర్పంచ్, కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల నీరుకాతున్నాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌తో కుమమక్కై డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇంటి యాజమానుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల కార్యదర్శి, సర్పంచ్ అక్రమాలపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్పంచ్, కార్యదర్శులపై విచారణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఫారెస్టు అధికారుల ఆగడాల నుండి కాపాడండి

**-దళిత మహిళ రైతు వేడుకోలు**



**మల్హార్‌రావు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కొయ్యూరు ఫారెస్ట్ రేంజ్ అధికారులు తమను వేధిస్తూ ఆగడాలకు గురి చేస్తున్నారని మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మంత్రి రాజమ్మ అనే దళిత మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. శాత్రాజ్‌పల్లి శివారులోని సర్వే నంబర్ 26/434 అసైన్డ్ మెంట్ పట్టా భూమిని గత 60సంవత్సరాలుగా తమ తాత తండ్రుల నుంచి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈక్రమంలో గత రెండు,మూడు సంవత్సరాల నుండి కొయ్యూరు ఫారెస్టు అధికారులు ఈభూమి తమదని మొక్కలు నాటడమే కాకుండా వేధింపులకు గురి చేస్తున్నారని కన్నీరుమున్నీరైంది. 2004సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అంతిమ పట్టాలు మంజూరు చేస్తే 2018సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేసిందని, దీంతో నాలుగేళ్లుగా ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద అందిస్తున్న రైతుబంధు పొందుతున్నట్లు తెలిపారు. అయినను కూడా ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆడగం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్ట్ చేయాలి

**◆ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భద్రత చర్యలు చేపట్టాలి ◆ చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలి ◆ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి ◆ కాటారం డిఎస్పి, కాటారం సర్కిల్ కార్యాలయాల తనిఖీ**



**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కేసులలో వృత్తి నైపుణ్యత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని కాటారం డిఎస్పి, కాటారం సర్కిల్ కార్యాలయాలను ఎస్పి సురేందర్ రెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయాల్లో పెండింగ్ కేసులను, క్రైమ్ రికార్డులను, కేసు డైరీలను, రిజిష్టర్‌లను ఎస్పి క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజెన్ వరకు, గ్రేవ్ కేసుల నమోదు, దర్యాప్తు తీరుపై కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం భద్రతా చర్యలను తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులు ఉండాలని ఎస్పి సురేందర్ రెడ్డి ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ, ఫోక్సో కేసులలో నేరస్తులకు, నిందితులకు శిక్షలు పడేవిధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ కేసులలో 60రోజులలో పరిశోధన పూర్తి చేసి కోర్టులో ఛార్జీషీట్ దాఖాలు చేయాలన్నారు. సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేఖ కార్యకలాపాల పైన కఠినంగా వ్యవహరించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, కాటారం, కొయ్యూర్, మహాముత్తారం ఎస్ఐలు సిహెచ్.శ్రీనివాస్, వి.నరేష్, జే.రమేష్‌లు పాల్గొన్నారు.

## కేటీకే ఓసీ-3లో ఘనంగా సింగరేణీ 134వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గణపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**



మండలంలోని బసవరాజుపల్లి శివారులోని కేటికే ఓసీ-3లో సింగరేణి 134వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా ప్రారంభించుకున్నారు. ఈవేడుకల్లో ప్రాజెక్టు మేనేజర్ భానుప్రసాద్ ఆవిష్కరించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 133సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి గురించి 1889లో ఇల్లందు ప్రాంతంలో ప్రారంభమైన బొగ్గు తవ్వకాలు ప్రస్థానం అంచలంచలుగా ఏవిధంగా సింగరేణి ఉన్నత స్థాయికి చేరిందో కార్మికులకు వివరించారు. తెలంగాణ కల్పవృక్షం దక్షిణ భారత సిరుల తల్లి వెలుగుల తల్లి బొగ్గు ఉత్పత్తి గాక విద్యుత్ రంగంలో కూడా అడుగుపెట్టి లాభాలు ఆర్జించడంలో జైపూర్‌లోని సింగరేణి విద్యుత్ సంస్థ ముందంజలో ఉందని ఆయన వివరించారు. రాబోయే కాలంలో సింగరేణి మనుగడ ఉండాలంటే కార్మికులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని ఎవరు గైర్హాజరు కాకుండా సింగరేణి కంపెనీకి అందరి సహాయ సహకరాలు ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్, రాంబాబు, గ్రూప్ సేఫ్టీ ఆఫీసర్ కుమార్ స్వామి, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు మాదాసు సుదర్శన్, శంకర్, ఓసీ సెక్షన్ ఫిట్ సెక్రటరీ మురళీకృష్ణ, ఏఐటియుసీ నాయకులు విజేందర్, ఫిట్ సెక్రటరీ శంకర్, కృష్ణరెడ్డి, రాంచందర్, కార్మికులు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## బస్టాండ్ స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలి...

**-బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు వినతి**



**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో మంథని రోడ్డు వైపున గల ఆర్టీసీ బస్టాండ్ స్థలం కబ్జాకు గురవుతుందని బిజేపి నాయకులు బండలం వసంత రెడ్డి, పూసాల రాజేంద్రప్రసాద్‌లు శుక్రవారం కరీంనగర్ ఎంపి, బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్టీసీ బస్టాండ్ స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలని వినతిలో కోరారు. వెంటనే స్పందించి ఆర్టీసీ బస్టాండ్ ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపడుతామని, సంబంధిత అధికారులతో మాట్లాడుతామని తెలిపినట్లు వారు వివరించారు.

## తహాశీల్దార్ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**గణపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను తహాశీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న లలిత క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని స్వీట్లను పంపిణీ చేయగా తమశీల్దార్ సతీష్‌తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ వినయ్ కుమార్, ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుబంధు కోసం సంబంధిత ఏఈఓలను సంప్రదించాలి..

**-మండల వ్యవసాయాధికారి కే.సతీష్**

**మహాముత్తారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

రైతుబంధు యాసంగి 2022-23కు సంబంధించి కొత్తగా పట్టదారు పాస్ పుస్తకం వచ్చిన వారు, ధరణీ ఆన్‌లైన్‌లో పట్టదారు వివరాలు వచ్చిన రైతులు రైతుబంధు కొరకు గ్రామ సమీపంలోని రైతు వేదికల్లో, సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి కే.సతీష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, భూమి పాస్ బుక్ జిరాక్స్ లేదా తహాశీల్దార్ సంతకంతో ఉన్న ధరణి ఆన్‌లైన్ పేపర్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం(సేవింగ్)లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొర్లకుంట, మాదారం, జీలపల్లి, వజినేపల్లి, స్థంబంపల్లి(పిపి), పోలారం, ములుగుపల్లి శివారులో భూమి కలిగిన రైతులు స్థంభంపల్లి(పిపి) రైతువేదికలో ఏఈఓ శివక్రిష్ణని 8501808744, 9381482448 ఫోన్ నంబర్‌లలో సంప్రదించాలని కోరారు. అదేవిధంగా మహాముత్తారం, యామన్‌పల్లి, నిమ్మగడూఎం, మీనాజీపేట, గండికామారం శివారులలో భూమి కలిగిన రైతులు కోనంపేటలోని రైతువేదికలో ఏఈఓ పుష్పలతని 9493742817, 9398448588అను ఫోన్ నంబర్‌లతో సంప్రదించగలరన్నారు. పెగడపల్లి, బోర్లగూడెం, రేగులగూడెం, స్థంబంపల్లి(పికే), సింగారం, యత్నారం, సింగంపల్లి, కనుకునూర్, రెడ్డిపల్లి, గద్దలపల్లి శివారులో భూమి కలిగిన వారు బోర్లఊడెం రైతువేదికలో ఏఈఓ ఆస్మ 7032644196, 9398397106 అను ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు. అవకాశాన్ని సంబంధిత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం

**కాటారం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కాటారం మండలకేంద్రానికి చెందిన ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో నేడు అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. కావున అయ్యప్ప ధీక్షాపరులు, భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# రైతులకు ఉరితాడు వేస్తున్న బీజేపి సర్కార్

◆ దొడ్డ దారిన ఏజన్సీలను అడ్డుపెట్టుకొని అధికారంలోకి ◆ నిరసన కార్యక్రమంలో ఎంఎల్ఎ, బిఆర్ఎస్ అధ్యక్షురాలు





**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

దేశంలో కొనసాగుతున్న బీజేపీ సర్కార్ కార్పోరేట్ సంస్థలకు తలొగ్గి రైతులకు ఉరితాడు బిగిస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంఎల్‌సి తక్కల్లపల్లి రవీందర్ రావు ఆరోపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జయశంకర్ భూపాల పల్లి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంకు వారు హాజరు కాగా జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రజాక్షేత్రంలో ప్రజల మన్ననలు పొందకుండా దొడ్డి దారిన ఏజన్సీలను అడ్డుపెట్టుకొని చాలా రాష్ట్రాల్లో అధికారంలోకి రావటం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసిఆర్ సమగ్ర అవగాహనతో దేశ రాజకీయాల్లో ముందడుగు వేయటం జరుగుతుందని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్కగా నిలిచిందని అన్నారు. ఎన్నో వనరులు కలిగిన మన దేశం అభివృద్ధిలో ముందుకు సాగకపోవటానికి కారణం బీజేపీ ప్రభుత్వ విధానాలు కారణమని అన్నారు. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు, భీమా వంటి అనేక పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని వెల్లడించారు. దేశంలో అన్ని రంగాలకు చెందిన వారికి అన్యాయం చేసిన ఘనత బీజేపి ప్రభుత్వంకు దక్కుతుందని అన్నారు. విభజన చట్టంలో పెట్టిన ఏ ఒక్క చట్టంను అమలు చేయలేదని, రైతులకు రాయితీలను ఎత్తివేసారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా గార్లబిడ్డ పాలడగు భాస్కర్

**గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:**
సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా గార్లమండల కేంద్రంలోని ఇంధిరానగర్‌కు చెందిన గార్లముద్దు బిడ్డపాలడగు భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈనెల21, 22, 23తేదీలో సిద్దిపేటలో చుక్కారామయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు తెలంగాణ రాఊష 4వ మహసభలో భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బాల్యం, ఆయన ఉద్యమప్రస్థానం: కారి ్మక కుటుంబంలో పుట్టి పేదరికాన్ని అనుభవిస్తు విద్యాభ్యాసం కొనసాగిస్తు విద్యార్థులు ఎదుర్కోంటు సమస్యలపై స్పందించి ఆరోజులలోనే ప్రశ్నించడం మొదలు పెట్టినారు. వ్య.కా.స కార్మిక వర్గం నుండి కార్మికవర్గనేతగా ఎదగడం...1992-95వరకు ఖమ్మం పట్టణంలోని సిద్దారెడ్డి కళాశాలలో డిగ్రీ చదువుతున్న రోజులలో ఎస్ఎఫ్ఐలో పనిచేస్తు వామపక్ష భావాలను అలవర్చుకొన్నారు. మండల ప్రజాశక్తి విలేకరిగా పనిచేసి, 1995లో పిఏసిఎస్ బ్యాంకు డైరక్టర్‌గా, తదుపరి చైర్మన్‌గా ఎన్నికకావడం జరిగింది. 1997లో సిఐటియు మండల కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించడం, తదుపరి 1999లో ఖమ్మంజిల్లా సిఐటియు సెంటర్ బాధ్యలు తీసుకోవడం మరుసటి యేడాది ఖమ్మం నుండి హైదరాబాద్‌కి పిలుపు రావడం సిఐటియు రాష్ట్ర, కేంద్రంలో బాధ్యతలు చేపట్టడం జరిగింది. 2003లో మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సిఐటియు రాష్ట్రమహసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నాటి ను ండి నేటి వరకు కొనసాగింపు. 2007లో అఖిలభారత కౌన్సిల్ సభ్యుడిగా, 2016లో ఆల్‌ఇండియా వర్కింగ్ కమిటి మెంబర్‌గా ఎన్నిక కావడం జరిగింది. 25సంవత్సరాలుగా అట్టడుగు వర్గాలకు చెందిన మున్సిపల్, గ్రామపంచాయితీ గ్రామసేవకులు వర్క్‌చార్జ్డ్, హమాలీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సల్పి, చర్లపల్లి, బాలానగర్ పారిశ్రామిక కార్మికుల సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేయడమే కాక అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి వేతనాలు పెంపు, అగ్రిమెంట్‌లు సాధించడం జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సహకరించిన రాష్ట్రకమిటి ప్రతిఒక్కరికి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికపట్ల సిఐటియు మండల కన్వినర్, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకురాలు కందునూరి కవిత, ఈశ్వరలింగం, గిరిప్రసాద్, భూక్యహరి, జిపి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్లఅప్పిరెడ్డి, సిఐటియు మండల కమిటి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ పార్టిల నాయకులు, చిన్ననాటి స్నేహితులు బాలరాజు, రజాలి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, గందసిరి వీరన్న, వషపంగు వీరన్న, ప్రసాద్, నాగేష్, శ్రీనివాస్, మౌలానా, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రెడ్ క్రాస్ సోసైటీ ఆద్వర్యంలో మాస్కుల పంపిణీ



**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇండియాన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆద్వర్యంలో మాస్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు డీఈఓ ఎం రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరు కాగా పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు మాస్కులను అందజేశారు. కోవిడ్ మళ్లీ విజృంబిస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్కులను వాడాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సోసైటీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, సభ్యులు కుసుమ క్రిష్ణమోహన్, డాక్టర్ తౌటం ప్రధాన్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కో ఆర్డినేటర్ లక్ష్మణ్, పీఈటి రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జఫర్‌గడ్, డిసెంబరు23 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకృషి చేస్తున్నదని జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ గ్రామసర్పంచ్ మంద మల్లయ్య అన్నారు. జఫర్‌గడ్ మండలంలో తిమ్మంపేట గ్రామంలోప్రైమరీ స్కూల్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.9లక్షల వ్యయంతో వంటగది, మరుగుదొడ్ల నిర్మాణానికి ముగ్గుపోయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లిల్లీమేరీ, విద్యాకమిటీ చైర్మన్ మహాదేవ్, కుంభోజి శ్రీనివాస్, రేణుక సతీష్, తూల్లకుమార్, నర్సింగోజుస్వామి, తాళ్లపల్లి రమేష్, రాకేష్, పెండ్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలందరు సహకరించాలి

**రఘునాథపల్లి, డిసెంబరు23 ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధికి ప్రజలందరు సహకరించాలని సర్పంచ్ గుడిరాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాదారం గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలందరు సహకరించాలని కోరారు. గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో పేరకపోయిన ఇంటి, నల్ల బిల్లలు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని, గ్రామంలో పచ్చదనంకోసం విరివిగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మదా, కారోబార్, ఉమ్మగోని రాజేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృత కుటుంబానికి పరామర్శ



**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

భూపాలపల్లి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సీనియర్ నాయకుడు రత్నం సమ్మిరెడ్డి తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందగా శుక్రవారం పలువురు పరామర్శించి సంతాపం ప్రకటించారు. శుక్రవారం దశదినకర్మను పురస్కరించుకొని రత్నం సమ్మిరెడ్డి కుటుంబాన్ని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ప్రగాడ సానుభూతిని తెలిపారు. అదే విధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, నాయకులు చల్ల జక్కిరెడ్డి, తుమ్మేటీ రఘోత్తంరెడ్డి, సుదర్శన్‌గౌడ్, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, ఏబూసి ఆగయ్య, బడితెల సమ్మయ్య, ఇతర సంఘాలకు చెందిన నాయకులు మదుకర్‌రెడ్డి, మండల శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, ఆయా గనులకు చెందిన ఫిట్ సెక్రటరిలు, కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఏబివిపి నాయకులు అరెస్ట్



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, హాస్టల్స్‌కు సోంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టిన ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు వేల్పుల రాజు కుమార్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఆందోళన చేస్తున్న వారిని స్థానిక ఎంఎల్ఎ ప్రోద్బలంతో అరెస్ట్ చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజబాబు, వంశీ, ప్రేమ్‌కుమార్, శివాజీ, తరుణ్, చందు, నరేష్ , వినయ్ తదితరులు పాల్గోన్నారు.

## వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవంను పురస్కరించుకొని అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా సివిల్ సప్లై అధికారులు వాజిద్, జిల్లా వినియోగదారలు సంఘం అద్యక్షులు గడ్డం సృజన, ప్రధాన కార్యదర్శి కాటారపు రాకేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బొడిగే రమేష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

# తెలంగాణపై వివక్ష చూపుతున్న కేంద్రం

**- జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు**




మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో తెలంగాణపై కేంద్రం వివక్షతకు వ్యతిరేకంగా పంట కళ్లాలకు ఉపాధి హామీ పథకం కింద చెల్లించిన నగదును వెనక్కి ఇవ్వాలని కేంద్రం కోరడంపై ఐటి, మున్సిపల్ శాఖామంత్రి, బరాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల కోసం సంక్షేమ పథకాలు చేపట్టి రైతుల అభిమానం పొందుతుంటే కేంద్ర ప్రభుత్వం రైతులను, రాష్ట్రాన్ని ఇబ్బందుల పాలు చేయాలని చూస్తుం దన్నారు. అదేవిధంగా కేసీఆర్ గ్రామాల్లో పల్లెప్రగతి, కార్యక్రమం ద్వారా నిధులు మంజూరు చేసి గ్రామాలను పరిశుభ్రంగా పచ్చదనంతో కళకళలాడేలా చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని చూస్తుంటే కేంద్రం రాష్ట్రంలోని గ్రామాలకు నిధులు ఇవ్వ కుండా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అనంతరం రాష్ట్రంలోని రైతులు పంట ఆరబో యడానికి పంట కల్లాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తే ఆ నిధులను మరల వెనక్కి ఇవ్వాలని కేంద్రం కోరడం అత్యంత హేయమైన చర్య అని దీన్ని రైతులందరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఆరోగ్య కార్యకర్తలు వృద్ధాప్యంలో వస్తున్న వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారి అంబరీష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో ఏఎన్ఎంలకు ఇచ్చిన శిక్షణలో భాగంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా ఆరోగ్యంగా లేనివారికి తప్పనిసరిగా అవగాహన కల్పించి గ్రామాలలో తిరుగుతూ వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్ వంటి వాటిని గుర్తించి చికిత్స అందించాలని, ప్రసవాలు కూడా ప్రభుత్వాసుపత్రిలోనే జరిగే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డెమో కెవి రాజు,



కృష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, మంగమ్మ, కళావతి, సక్కుభాయి, శాంత, రాధ, వెంకటరమణ, సక్రు, విజయలక్ష్మి, పద్మ, సరోజ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖాధికారిని నియమించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: గత కొన్ని రోజుల నుండి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి లేక పనులు సక్రమంగా జరగడం లేదని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టాలని, విద్యాశాఖాధికారి లేకపోవడంతో ఉపాధ్యాయుల సమస్యలు పేరుకు పోతున్నాయన్నారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో అధికారి లేకపోవడం వలన ఫలితాలపై ప్రభావం చూపుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి విద్యాశాఖాధికారిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్లాష్ట రమేష్, రాచకొండ ఉపేందర్, విద్యాసాగర్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై శబరిమలై యాత్రకు బయల్దేరిన భక్తులు

మరిపెడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త: అయ్యప్ప భక్తులు సైకిల్‌పై శబరిమలై యాత్రకు వెళ్లారు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లాలోని పాలంపేటకు చెందిన సామల కుమారస్వామి సైకిల్‌పై శబరి యాత్రకు వెళ్లుతూ మార్గమధ్యలో మరిపెడ మున్సిపాలిటీలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయానికి శుక్రవారం చేరుకున్నారు. వారికి అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు ఘనస్వాగతం పలికారు.



ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన పాలంపేటలోని రామప్ప దేవాలయం నుండి సైకిల్‌పై శబరి యాత్రకు బయల్దేరానన్నారు. జనవరి 5వ తేదీన శబరిమలైలో అయ్యప్ప స్వామిని దర్శించు కోవడం జరుగుతుందన్నారు. గతంలో ఐదు మార్లు శబరిమలైకు సైకిల్‌పై యాత్రను దిగ్విజయంగా నిర్వహించి ముగించుకున్నార న్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నవీన్, గురుస్వాములు పర్వతం చంద్రశేఖర్, నాగన్న, మహిపాల్ రెడ్డి, మహేష్, విజయ్, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**- ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు**

మరిపెడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సూపర్ నోవా వాయిస్ ఫర్ బాయ్స్ క్యాంపు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు టీనేజీలో శారీరక, మానసిక మార్పులను తెలియచేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్న తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరుప్ర ఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.






మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. శుక్రవారి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ అధికారికి పార్టీ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, దళితబంధు మాదిరిగా నీడలేని వారికి ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టి పది లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలాలు లేనివారికి ప్రభుత్వ భూములు లేదా స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతి కుటుంబానికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకల ఉపేందర్, జాటోత్ బిచ్యా నాయక్, కుంచపు ఉపేందర్, ధరావత్ రమేష్, కన్నెబోయిన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తాటి ఈత వనం పెంపకానికి భూమి కేటాయించాలి



మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: ప్రతి గ్రామంలో సొసైటీకి తాటి, ఈతవనం పెంచడానికి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వీర భవన్‌లో దొంతు రామ్మూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం అందేవిధంగా చూడాలని, గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు మంజూరు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటేశ్వర్లు, గడ్డం బాబు, తండ సతీష్, బండారి రమేష్, నక్క నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## బిఎఫ్7 పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి. హరీష్ రాజ్**



మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: చైనాలో మాదిరిగా ఇక్కడ విజృంభన ఉండదని అధికంగా జనసాంద్రత ప్రారంతలో కేసులు పెరిగే అవకాశాలు ఉన్నాయని, దీనికి సాధారణ కోవిడ్ లక్షణాలు ఉంటాయని, దీంతో బిఎఫ్7పై ఆందోళన చెందొద్దని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి. హరీష్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, బూస్టర్ డోస్ టీకాతో ఖచ్చితంగా రక్షణ కలుగుతుందని, బిఫ్ 7 ఉధృతి మన దగ్గర కొనసాగే అవకాశం తక్కువ అని డిల్లీ, హైద్రాబాద్, ముంబాయి, చెన్నై, కోల్‌కత్తా అధికంగా ఉండే అవకాశాలున్నాయన్నారు. బిఎఫ్ 7 వ్యాప్తిపై ప్రస్తుతానికి ఎవరూ కూడా భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు.

# తొర్రూరు వార్త

## క్షేత్రస్థాయి తహశీల్దార్ బాద్యతల్లో ట్రైనీ కలెక్టర్

నెల్లికుదురు, డిసెంబర్ 23,ప్రభాతవార్త



క్షేత్రస్థాయి తహశీల్దార్ బాద్యతల్లో ట్రైనీ కలెక్టర్ ఫార్మర్ పింకేష్‌కుమార్‌లలిత్‌కుమార్ ఐఏఎస్ మండల తహశీల్దార్ యోగీశ్వర్‌రావు సమక్షంలో ట్రైనీ కలెక్టర్‌గా శిక్షణ పొందనున్నారు. ఈ నెల 23నుండి జనవరి 13వరకు మండల ప్రజలకు చేయాల్సిన పాలనపరమైన విదులు, ప్రతి రోజు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే విదులపై తహశీల్దార్ యోగీశ్వర్‌రావుతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, పర్యవేక్షించేందుకుగాను ట్రైనీ కలెక్టర్ బాద్యతలు స్వీకరించగా, ట్రైనీ కలెక్టర్‌కు స్థానిక తహశీల్దార్ యోగీశ్వర్‌రావు పుష్పగుచ్ఛాన్ని అందచేసి స్వాగతం ఫలికారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే పలు ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించారు. ఎక్సైజ్‌శాఖ నుండి వచ్చిన బైండోవర్‌ను పరిశీలించారు. మండలంలోని చిన్నముప్పారం గ్రామం, నారాయణపురంలకు సంబందించిన భూములకు సంబందించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ పాష, సిసి ఫయక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## నీటి పంపులోపడి బాలుడు మృతి

నర్సింహులపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త



మండలంలోని గోపతండా శివారు కొత్తతండాలో నీటి పంపులో పడి బాలుడు మృతి చెందాడు. తండాకు చెందిన వీరన్న సౌందర్య దంపతుల కుమారుడు గణేష్ (2), తల్లి సౌందర్య ఇంటిలో పనులు చేస్తుండగా బాలుగు ఆడుకుంటూ వెళ్ళి నీటి పంపులో పడిపోయాడు. బాలుని కోసం చుట్టుపక్కల వెతకగా ఆచూకీ దొరకలేదు. నీటి పంపువద్ద వెతకగా అప్పటికే నీటిలో మృతి చెందాడు. కాగ కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మంగిలాల్ తెలిపారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని సిఐటియు మండల శాఖ అధ్యక్షుడు ముసుగు రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేటలో జరిగే నాల్గవ రాష్ట్ర మహాసభలకు వివిధ గ్రామాల నుండి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగోజు బ్రహ్మాచారి, పుట్టపాక రాజేందర్, రమణాచారి, శ్రీరామోజు బిక్షపతి, రమేష్, భగవాన్, లింగమూర్తి, బిక్షపతి, నితిన్, భగవాన్, లింగమూర్తి, బుచ్చయ్య, యాకయ్య, కుమారస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బెల్టు షాపుల్లో ధర తగ్గేదేలే

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ**

**3 పువ్వులు, 6 కాయలుగా దోచుకుంటున్న వైన్స్ యజమానులు**

దంతాలపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త

గత కొన్నాళ్లుగా మండల వ్యాప్తంగా తండ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఎక్కడ చూసినా ప్రతి ప్రాంతంలో బెల్టు షాపులు దర్శనమిస్తాయి. దీంతో బెల్టుషాపుల యజమానులు ఎక్సైజ్ శాఖ ధరలకు విరుద్ధంగా మందుబాబులకు అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖాధికారులకు తెలిసే జరుగుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి నెల బెల్టుషాపుల నుండి వైన్స్ యజమానులు అధిక మొత్తంలో వసూలుచేసి ఎక్సైజ్ శాఖకు ముడుపులు ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు వైన్స్ షాపు నుండి నేరుగా ఆటోలలో మద్యాన్ని గ్రామ, తండాలలో ఉన్న బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. ఇదంతా యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ అనేకమార్లు ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని అంటున్నారు. అయితే గత కొన్ని నెలల క్రితం తొర్రూరు ఎక్సైజ్ సిఐ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు విధుల నుండి తొలగించిన సంఘటనలు ఉన్నాయి. గత వారం రోజుల క్రితం వైన్స్ యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం అమ్మకాలు జరిపినప్పటికీ గ్రామాలలో మాత్రం బెల్టు షాపుల యజమానులు ధరలను తగ్గించకుండా ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారు. ఇలాంటి సంఘటనలపై అధికారులు నిఘా పెట్టకుండా అలాగే మండల శివారు గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగానే తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకున్నారనే విమర్శలు ఉన్నాయి. కారణం ఇతర జిల్లాల నుండి శివారు గ్రామాలకు కల్తీ మద్యం వస్తున్నాయనే ఆరోపణలతోనే దాడులు చేస్తున్నామని అధికారులే చెప్తున్నారు. కానీ మండల పరిధిలోని మిగతా గ్రామాలలో ఇలాంటి దాడులు చేయకపోవడం వెనుక కారణాలేమిటని అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖాధికారులు కళ్లు తెరచి బెల్టు షాపులను ఎత్తివేయాలని, వైన్స్‌లలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పోలీస్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

మహబూబాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:



ఈ నెల 25న జరుపుకునే క్రిస్మస్ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాన్ని పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రమణ బాబు, ఆర్ఐలు లాలు బాబు, పూర్ణచందర్, సిఐలు ఫణీందర్, బాలాజీ, రవిరాజ్, సిబ్బంది మోహన్, మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమిక్రిస్‌మస్ వేడుకలు

గార్ల, డిసెంబర్23 ప్రభాతవార్త:

స్థానిక మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆద్వర్యంలో సెమిక్రిస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన క్రిస్‌మస్ కేక్‌ను కట్‌చేసి మండల క్రైస్తవ మతస్తులకు, ప్రజలకు, పంచాయితీ సిబ్బంది, పారిశుధ్యకార్మికులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్‌మస్ పండుగను ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని కోరారు. లోకరక్షకుడు ఏసుప్రభువు చూపినట్లుగా ప్రతి ఒక్కరు ప్రేమను, కరుణను కలిగి ఉండాలని, ఎదుటివారి కష్టాలలో పాలుపంచుకొని సలహా, సూచనలు చేయాలని, ఆయన చూపిన మార్గం అనుసరణీయమైనదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది కలీం, సైజాద్, తదితరులున్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం అందించిన బేజాడి బీరప్ప

బచ్చన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త :



మండలంలోని గంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత దేవాలయానికి విరాళంగా రూ.2222 లను జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అందచేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ బల్లా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, భువనగిరి సోషల్‌మీడియా ఇన్‌చార్జి దండు శ్రీనివాస్, మైనార్టీ శాఖ జిల్లా కన్వీనర్ అఫ్జల్, బీజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ నవీన్, బూత్ అధ్యక్షులు వాసు, మహేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నత స్థానంలో నిలుస్తాం

బచ్చన్నపేట, డిసెంబరు23 ప్రభాతవార్త :



కష్టపడి చదివితే ఉన్నత స్థానంలో నిలుస్తాం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయన అన్నారు. శుక్రవారం బచ్చన్నపేటలోని తుమ్మబాల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకోవడానికి తాను ఎంతోకష్టడిన విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. నేటి విద్యార్థులకు ఉన్న వసతులు ఆనాడు తమకు లేవని, ప్రతీ ఒక్కరు చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తాటికొండ బోనస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహరావు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 23 ప్రభాతవార్త :

ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహరావు అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 18వ పీవీ నరసింహరావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి పీవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత భారత ఆర్థిక వ్యవస్థకు మూల పురుషుడు పీవీ అన్నారు. ఆర్థిక ఒడిదొడుకుల నుంచి దేశాన్ని గట్టెక్కించిన వ్యక్తి అని, ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయుడు అన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, డాక్టర్ ఎస్.నరసింహాచారి, అసిం ఇక్బాల్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకోవాలి

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో

## ఎమ్మెల్యే శంకర్‌నాయక్



*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసుకోవడానికి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లాగా పని చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కోరారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై వెంటవెంటనే స్పందించాలని, పరిష్కారం కోసం తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారి కుటుంబాలను కలిసి మాట్లాడాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. పార్టీ శ్రేణులు ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా పార్టీ కొరకు పని చేయాలన్నారు. పార్టీలో పని చేస్తున్నవారినందరిని సమన్వయ పరచి వారిని ఒకేతాటిపై నడిపించాల్సిన భాధ్యత స్థానిక నాయకులపై ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని శక్తులు రాష్ట్రాన్ని ముక్కలు చేయాలని విశం కక్కుతున్నారని, కెసిఆర్ కుటుంబంపై పనికట్టుకొని బురద చల్లుతున్నారని ఆరోపించారు. మాయమాటలను చెప్పే వారిని నమ్మకుండా మన లక్ష్యసాధన దిశగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేసానన్నారు.

**మండలంపై సవతితల్లి ప్రేమ వద్దు: భరత్‌కుమార్‌రెడ్డి**

ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సవతితల్లి ప్రేమను ప్రదర్శించవద్దని, ఇక్కడ ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి కోరారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలను పార్టీ శ్రేణుల చప్పట్ల మధ్య ఎమ్మెల్యే ముందు ఏకరవు పెట్టారు. ఏజెన్సీ ప్రాంతానికి పెద్ద దిక్కుగా ఉన్న గూడూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ సబ్‌యార్డు మంజూరు చేయాలని, ఈ ప్రాంతంలో అధికంగా ఉన్న గిరిజన కుటుంబాల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఐటిడిఎ నిధులతో గూడూరులో ఒక గిరిజన ఫంక్షన్‌హాల్ నిర్మించాలని, ప్రభుత్వ గెస్ట్‌హౌజ్ నిర్మించాలని కోరారు. మండలంలోని నాయకపల్లి, తీగలవేణి, గోవిందాపురం గ్రామాలకు చెందిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణాల ప్రతిపాదనలు ఇఎన్‌సిలో పెండింగ్‌లో ఉన్నందున్న వాటిని వెంటనే మంజూరు చేయించాలని, గూడూరుకు మంజూరైన మున్సిఫ్‌కోర్టు గూడూరులోనే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని, మండలంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న భీమునిపాదం ప్రాంతానికి, గూడూరులోని సనాతన శివాలయ సందర్శనలకు టూరిజం వారి బస్ ఏర్పాటు చేయాలని కోరారు. గూడూరు నుండి కేసముద్రం, నెక్కొండ మార్గాలలో ఆర్టీసి బసుల సేవలను పునరుద్దరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కార్యాలయాలకు కేటాయించాలని, అయోధ్యాపురంలో పాఠశాల విద్యార్థుల కొరకు జనరల్ హాస్టల్ మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని భరత్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళన సభలో డిసిసి చైర్మన్ రవీందర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి సుజాత, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ కాసిం, పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, వేణుగోపాల్‌రెడ్డి, సంపత్‌రావు, ముక్క లక్ష్మణ్‌రావు, బోడ కిషన్, సురేందర్‌తో పాటు పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

**క్రిస్మస్ గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే:**

మండలంలోని క్రిస్టియన్ కుటుంబాల వారికి క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన గిఫ్ట్ ప్యాకెట్లను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆయా కుటుంబాలకు అందజేసారు. ఈమేరకు గూడూరు తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 80 మందికి ఈ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేసారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మినీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్‌పార్టీ నాయకులు, చర్చ్‌ల పాస్టర్లు పాల్గొన్నారు.

# గూడూరులో బిఆర్ఎస్ ధర్నా

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదంటూ ఆరోపిస్తూ బిఆర్ఎస్ అధిష్టానం పిలుపులో భాగంగా శుక్రవారం గూడూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈమేరకు పట్టణ బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన రాస్తారోకోను ఉద్దేశించి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఉమ్మడి వరంగల్ డిసిసి చైర్మన్ మార్నేని రవీందర్‌రావులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై పూర్తి వివక్ష చూపుతున్నదని, ఉపాధిహామీ నిధుల విడుదలకు అడ్డుకట్ట వేసి రైతులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. ఉపాధిహామీ నిధులతో రైతులు కట్టుకున్న ధాన్యం కళ్లాలను తొలిగించి వాటి కొరకు చెల్లించిన రూ.153కోట్లు తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్రప్రభుత్వం ఇలా ముక్కు పిండి నిధులు తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేస్తే సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకోబోరని, రైతులకు అండగా నిలిచి బిజెపి కుట్రలను భగ్నం చేస్తాడన్నారు. మోడీ ప్రభుత్వ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, వారే ఆ పార్టీకి తగినరీతిలో బుద్ది చెపుతారని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జ్యోతిబా గురుకులంలో దంత వైద్య శిబిరం

*గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త*




మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. ఈమేరకు గూడూరు సిహెచ్‌సికి చెందిన డెంటల్ సర్జన్ డాక్టర్ మట్ట భరత్‌రెడ్డి బాలికలకు దంత పరీక్షలు చేపట్టారు. దంత సంరక్షణకు సంబంధించి వారికి అవగాహన కలిగించారు. దంత సమస్యలతో భాధ పడుతున్న బాలికలను గుర్తించి చికిత్సకై సిహెచ్‌సికి తరలించారు. ఈ సందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ దంత సంరక్షణతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, దంతాలను నిర్లక్ష్యం చేయడం ద్వారా అనేక నష్టాలను అనుభవించాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులు దంత సంరక్షణపై తాము అవగాహన తెచ్చుకొని తల్లిదండ్రులకు కూడా అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ స్వేత పాల్గొన్నారు.




## ఉచిత కరెంటును సద్వినియోగం చేసుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు అందిస్తున్న ఉచిత కరెంటు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఇ నరేష్ అన్నారు. మండలంలోని కలవల గ్రామంలో శుక్రవారం సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్ కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలు తమ కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తే నెలకు 101 యూనిట్ల ఉచిత కరెంటు పొందవచ్చన్నారు. మీటర్లు లేనివారు రూ.970లను మీసేవ ద్వారా చెల్లిస్తే వెంటనే మీటర్ అందజేస్తామని అన్నారు. ప్రజలు తమ ప్రాంతాల్లో తమ ఇళ్ల ప్రాంగణాల్లో రేకులు, ఇనుప వస్తువులు విద్యుత్ లైన్లకు తగలకుండా జాగ్రత్త పడాలన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని, విద్యుత్‌ను వృథా చేయరాదని అన్నారు. ఏడాదికి ఒకసారి చెల్లించే కస్టమర్ చార్జీలను ఈనెల చివరి వరకు చెల్లించి అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. వ్యవసాయ పంపుసెట్లకు బిగించిన ఆటో స్టాటర్లను తొలిగించి కెపాసిటర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ విజయ్, ఎస్ఎఓ సంతోష్, ఎమ్మార్వో ప్రసాద్‌రావు, ఏడి శ్రీనివాస్, ఎఎఓ రమేష్, ఎఇ శశిధర్ పాల్గొన్నారు.

## ప్రతిరోజు మాయిశ్చర్ నమోదు చేయాలి

### కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాలకు తరలించే ధాన్యాన్ని ప్రతిరోజు పరిశీలించి తేమశాతాన్ని నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బయ్యారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. తేమశాతాన్ని రైతుల ఎదురుగానే నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రంలో నిల్వ ఉంచరాదన్నారు. టార్పాలిన్లు కావల్సిన రైతులు నామమాత్రపు రుసుము చెల్లించి పొందవచ్చన్నారు. టార్పాలిన్ల ద్వారా తేమశాతం తొందరగా తగ్గే అవకాశం ఉందన్నారు. అంతకుముందు కలెక్టర్ కాచనపల్లిలో మన ఊరు-మన బడి కింద పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తపేట రేషన్‌షాపును తనిఖీ చేసారు. రేషన్ పంపిణి, నిల్వ వివరాలను షాపు వద్ద ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ వెంట పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, డిసిఓ కుర్షిద్, సహాయ అధికారి శ్రీదేవి, పౌరసరఫరాల అధికారులు నరసింగరావు, నారాయణరెడ్డి, డిఎం కృష్ణవేణి, తహసిల్దార్ రమేష్, ఎంపిడిఓ చలపతిరావు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

*కేసముద్రం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు ఆధ్వర్యంలో పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. దేశానికి వెన్నుముకగా ఉన్న రైతును కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన అన్నారు. రైతులు మార్కెట్ నిబంధనల ప్రకారం తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించాలని, తద్వారా ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉండదని అన్నారు. రైతులకు వ్యాపారుల నుండి ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలు ఎదురైనా తన దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీలు పదిశాతం గ్రీన్‌ఫండ్‌కు వినియోగించాలి

## రెండురోజుల్లో క్రీడాప్రాంగణాల గ్రౌండింగ్ పనులు పూర్తిచేయాలి

## పల్లెప్రకృత వనాల యాప్ వినియోగంలోకి తేవాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామస్థాయిలో ప్రతీ పనిని మండలపరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ప్రతీరోజు పరిశీలించాలని గ్రామాభివృద్ధిపై సుదీర్ఘ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జల్లాలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు, నిధులు కేటాయిస్తుందని తెలిపారు. జిల్లాలో తెలంగాణ క్రీడాప్రాంగణాల గ్రౌండింగ్ పనులు రెండురోజుల్లో పూర్తిచేయాలన్నారు. మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్స్ మూడు వరుసల్లో పక్కాగా ఉండాలని మెయింటెనెన్స్ క్రమం తప్పకుండా చేయాలని, గత సంవత్సరం 250కిలోమీటర్లు కాగా, ఈ సంవత్సరం 300కిలోమీటర్లు లక్ష్యం పెట్టుకుని నిబంధనల ప్రకారం పనులు చేయాలన్నారు. మండలాలు, గ్రామాల్లో వైకుంఠధామం, వైకుంఠ రథాలు, ఫ్రీజర్స్, ప్రభుత్వ సహయాంతో పాటు దాతల సహాయంతోపాటు దాతల సహకారం తీసుకోవాలన్నారు. బయోఫినిషింగ్ ఏర్పాటు, విద్యుత్, వాటర్ సౌకర్యాలు కల్పించాలని, వైకుంఠధామాలకు సరియైన రహదారిని వేయాలన్నారు. గ్రామపంచాయతీలు పదిశాతం గ్రీన్‌ఫండ్‌కు వినియోగించాలని, గ్రామాల్లో ట్రాక్టర్, విద్యుత్, వాయిదాలు క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. ప్రతీరోజు ఉదయం గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పథకంలో భాగంగా తడి పొడిచెత్త వేరుచేసి సేకరించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. జిల్లాలో నర్సరీలు 80శాతం పూర్తిచేశామని, మిగిలిన లక్ష్యం వెంటనేపూర్తి చేయాలని గ్రామాల్లో లక్ష్యంలోగా పన్నులు వసూలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎల్‌ఈడీ బల్బులు ఆరు మాసాలు దాటితే మార్చాలని, అందుకు సంబంధిత అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. బృహత్ పల్లెప్రకృతి వనాలకు కనీసం మూడు ఎకరాల స్థలం గుర్తించాలని అన్నారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన 26, రిజిష్టర్లు, 15కమిషన్ పనులు పక్కాగా అమలుచేయాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు మండస్థాయిలో మండల పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు ప్రతీరోజు గ్రామాల్లో పనులను పర్యవేక్షించి టూర్‌ప్రోగ్రాం సమర్పించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల్లో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా విధులకు అనుమతిలేకుండా గైర్హాజరైతే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ చట్టం పక్కాగా అమలు చేస్తే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామాల్లో తనిఖీలకు వచ్చినప్పుడు ఎలాంటి పనుల డెవియేషన్ సహించబోమని అన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, డీఎల్‌పీవో ప్రార్థసారధి పాల్గొన్నారు.

# మన ఊరు - మనబడి పథకం

## నెలాఖరులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

మన ఊరు- మనబడి పథకంలో భాగంగా చేపట్టిన పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ మనుమంతు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో, ఎస్‌ఎంసీ ఛైర్మన్లు, ఎంఈవో, ఎంపిడివో, ఏపీవో ఇంజనీరింగ్ విభాగం ఏఈ, డీఈలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు- మన బడి పనులను ప్రతి పాఠశాలలో జరుగుతున్న పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. మండలానికి రెండు స్కూల్స్ చొప్పున ఎంపిక చేసిన 28 పాఠశాలలో పనులన్నింటిని సత్వరమే పూర్తి చేసి పెయింటింగ్ చేయడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. 30లక్షల కంటే ఎక్కువ అంచనా వేయబడిన 42 పాఠశాలల్లో ఇప్పటి వరకు 22 పాఠశాలల టెండర్ల ప్రక్రియ పూర్తి అయి పనులు ప్రారంభం అవుతాన్నాయని అన్నారు. మిగతా 20 పాఠశాలలకు కూడా త్వరితగతిన టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చిన్న చిన్న అడ్డంకులు ఎదురైనా అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. పాఠశాలల పనులు పూర్తిచేసేలా స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు, ప్రహరీ, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేసి పెయింటింగ్ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంభందిత నోడల్ ఆఫీసర్స్‌ని వారినికి రెండు సార్లు పాఠశాలల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించాలన్నారు. పెండింగ్ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాల్సిందిగా డీఈవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో వాసుచంద్రా, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్, డీఈవో అహ్మద్‌హై, డీఎండ్యూవో శ్రీనివాస్, జీఎం డీఐసి హరిప్రసాద్, జడ్పీ సీఈవో వెంకటేశ్వర్‌రావు, డీసీవో నాగేశ్వర్‌రావు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, మాదవిలత, ఈఈ నరేందర్‌రెడ్డి, సీపీవో సత్యనారాయణరెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతన్నా... నీకు వందనం..

## విద్యార్థులతో రైతులకు సన్మానం

## ఓ ఉపాధ్యాయుడి వినూత్న ప్రయోగం

**గూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ఆరుగాలం కష్టపడి పంటలు పండించి ప్రజలంతా మూడు పూటల కడుపు నింపుకునేందుకు తోడ్పడుతున్న రైతు మానవ సమాజంలో అన్నదాతగా నిలుస్తున్నాడు. దేశానికి వెన్నముకగా చెప్పుకుంటున్న రైతుల గురించి చెప్పుకునేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ కిసాన్ దినోత్సవాన్ని జరుపుకోవడం నాలుగు దశాబ్దాలుగా మన దేశంలో ఆనవాయితిగా వసు_్తన్నది. అయితే ఆరోజు రైతును గుర్తు చేసుకొని కొంత మంది తమ పేరు కోసం ఆర్భాటాలు చేయడం చూస్తుంటాం. కాని అదే రైతు దినోత్సవం రోజు ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తమ విద్యార్థులతో కలిసి వినూత్మ ప్రయోగానికి తెరలేపాడు. నాలుగు గోడల మధ్య తరగతి గదుల్లో మాత్రమే పుస్తకాల రూపంలో రైతుల గురించి చెప్పకుండా ప్రత్యక్షంగా ఆ రైతును విద్యార్థులకు చూపించే ప్రయత ్నం చేసాడు. వారితో రైతులకు





సెల్యూట్ కొట్టించి, సన్మానాలు చేయించాడు. ఇది మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెంలో జరిగిన సంఘటన. ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శుక్రవారం తమ విద్యార్థులను గ్రామ శివారులోని పంట క్షేత్రాల్లో పనుల్లో మునిగి ఉన్న రైతుల వద్దకు తీసుకువెళ్లాడు. అందరికీ అన్నం పెట్టే రైతులే నిజమైన హీరోలని విద్యార్థులకు చెపుతూ వారి చేత రైతులకు సెల్యూట్ చేయించాడు. పలువురు రైతులను విద్యార్థులు పూలమాలలతో సన్మానించి గౌరవ వందనం చేసారు. విద్యార్థ్ులకు రైతుల పట్ల గౌరవ భావం పెరగాలన్న లక్ష్యంతోనే తాను ఈ పని చేసానని అదే సమయంలో రైతులు కూడా తమను గుర్తించినందుకు ఆనందపడతారని గోపినాథ్ పేర్కొన్నాడు. రక్తం చిందించి సేద్యం చేస్తున్న తమ తల్లిదండ్రులు అందిస్తున ్న చేయూతతోనే సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతున్న వ్యక్తులు ఆ తర్వాత వారిని విస్మరిస్తున ్న పరిస్థితుల్లో విద్యార్థి దశ నుండే రైతు ప్రాముఖ ్యతను తెలియజేసే విధంగా ఇలాంటి ప్రయోగాలు చేపట్టాల్సిన అవసరం నిజంగా ఎంతైనా ఉంది. మారుమూల గ్రామాల నుండే కాకుండా వ్యవసాయానికి దూరంగా ఉండే పట్టణ ప్రాంతాల్లో కూడా విద్యార్థులు రైతు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు తన వంతుగా ప్రయత్నించిన ఈ ఉపాధ్యాయుడు గోపినాథ్ ఎంతైనా అభినందనీయుడు.

# విద్యార్థిని రమను అభినందించిన జిల్లా కలెక్టర్




**గణపురం, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల నుండి జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి జిల్లాకేంద్రంలో నిర్వహించినటువంటి గణిత దినోత్సవ పోటీలలో పాల్గొని జిల్లాలో తృతీయ స్థానం సంపాదించిన పదవ తరగతి విద్యార్థిని రమను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. పాఠశాల నుండి జిల్లా స్థాయి బహుమతి బహుమతి సాధించిన విద్యార్థి రమను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోత్స్న, ఉదయ శ్రీ, ప్రసాద్, రజిత, సాంభయ్య, మహేందర్, సరిత తదితరులు విద్యార్థినిని అభినందించారు.

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకండి

## జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి. ప్రావీణ్య

## ఇంజనీరింగ్ అధికారులతో పలు అంశాలపై సమీక్ష

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త**

నగరంలో నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఫైళ్ళ పరిష్కారణ, పెండింగ్, నీటి సరఫరా, తదితర అంశాలపై సర్కిళ్ల వారీగా కమీషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైళ్లను పెండింగ్‌లో ఉండకుండా గుడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పరిపాలన పరమైన మంజూరు చేయబడిన పనులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పనుల ఎంబీ నమోదు సకాలంలో జరిగి, పెండింగ్‌లేకుండా చూడాలని, ఏమైనా డివియేషన్ ఉంటే సంబంధిత కాంట్రాక్టర్‌కు రెక్టిఫై నిమిత్తం నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతి బిల్లు ఎంబి రికార్డు జరగాలని, అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ఒకే రకమైన యూనీఫాం రేట్లు అమలు చేయాలన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో చేయని పనులను రద్దు చేయాలని, రద్దు చేసి పనులకు జాప్యం జరగకుండా వెంటనే తిరిగి టెండర్లకు పిలవాలని సూచించారు. గ్రేటర్ నంగరంలో నీటి సరఫరాల్లో నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా సరఫరా జరిగేలా ఏఈలు క్షేత్రస్థాయిలో ప్రతి రోజు పర్యటించి ఉత్పన్నమయ్యే లీకేజీలు ఇంటర్ కనెక్షన్ పనులు,



డ్యామేజ్ పైపులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని, దీనికి సమాంతరంగా సివిల్ పనులపై కూడా దృష్టి సారించి సకాలంలో పూర్తి జరిగేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ సంబంధ ఫైళ్ల నిర్వహణ ఖచ్చితంగా ఆన్‌లైన్ ద్వారా జరగాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈలు కృష్ణరావు ప్రవీణ్ చంద్ర, ఈఈలు రాజయ్య, బీఎల్ శ్రీనివాస్, అకౌంట్ అధికారి సరిత, ఐటీ మేనేజర్ రమేష్, డీఈలు ఏఈలు ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.